

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 17, సెప్టెంబర్ 2026 16 పేజీలు



మానకొండూరు,

ప్రభాతవార్త : మానకొండూర్ గ్రామ చెరువులో ఈ నెల 23న నిర్వహించనున్న వినాయక నిమజ్జనోత్సవాన్ని బ్రహ్మాండంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. బుధవారం సాయంత్రం మానకొండూరు, కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని చింతకుంట, కొత్తపల్లి ప్రాంతాల్లో వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను కేంద్ర మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జన సమయంలో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈసారి ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

వినాయక నిమజ్జనం

బ్రహ్మాండంగా..

గత ఇబ్బందులు పునరావృతం కాకుండా పకడ్బందీ ఏర్పాట్లు
పక్కా ప్రణాళికతో ముందుకు. ప్రజలు శభాష్ అనేలా అధికారులు
విధులు నిర్వర్తించాలి : కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

2 లో

పిల్లలకు ప్రభుత్వం
ఇవ్వగలిగే గొప్ప ఆస్తి విద్యే...



16లో

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం
మంత్రి పొన్నం ప్రభాకర్
రూ. 8 కోట్లతో కమ్యూనిటీ కిచెన్ ప్రారంభం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

పిల్లలకు ప్రభుత్వం ఇవ్వగలిగే గొప్ప ఆస్తి విద్య మాత్రమేనని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యుని తెలిపారు.

ఇక లెక్క మారింది..

రూ. 2 వేల లోపు యూపీఐ చెల్లింపులకు ఛార్జ్ లేదు
ఆపై వ్యాపార చెల్లింపులపై 0.4 శాతం ఎండీఆర్
చిన్న వ్యాపారులకు ప్రత్యేక మినహాయింపులు
కొన్ని సేవలకే నిర్ణయించబడిన ప్రత్యేక ఎండిఆర్
వినియోగదారుడిపై డిజిటల్ చెల్లింపుల భారం?



కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త: చేతిలో నగదు లేకపోయినా చెల్లింపు ఆగదు... మొబైల్ ఉంటే చాలు, క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే క్షణాలలో డబ్బు చేరిపోతుంది. చిన్న టీ స్టాల్ నుంచి పెద్ద షాపింగ్ మాల్ వరకు... కూరగాయల బండి నుంచి ఆసుపత్రి వరకు... యూపీఐ చెల్లింపులు ప్రజల దైనందిన జీవితంలో భాగమయ్యాయి. ఏ స్మార్ట్ ఫోన్ లో చూసిన భీమ్, ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం, అమెజాన్ పే, ఎయిర్టెల్ పే వంటి యూపీఐ చెల్లింపుల అప్లికేషన్లు కనిపిస్తాయి. ఈ నేపథ్యంలో యూపీఐ వ్యవస్థలో తాజాగా చోటుచేసుకుంటున్న మార్పులు వినియోగదారులు, వ్యాపారులు, బ్యాంకులు, పేమెంట్ యాప్‌లపై ప్రభావం చూపనున్నాయి.

2లో

ధాన్యం కొనుగోళ్లకు
పకడ్బందీ ఏర్పాట్లు



2లో

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఖరీఫ్ 202627 సీజన్లో ధాన్యం కొను గోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొ న్నారు బుధవారం రోజున ఖరీఫ్ 202627 సీజన్లో ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఖరీఫ్ 202627 సీజన్లో ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి ధాన్యం కొనుగోళ్లను ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించా లని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

సెప్టెంబర్ 30లోగా
డిజిటల్ పంటల సర్వేను పూర్తి చేయాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష



16లో

వినాయక నిమజ్జనం బ్రహ్మాండంగా..

గత ఇబ్బందులు పునరావృతం కాకుండా పకడ్బందీ ఏర్పాట్లు

పక్కా ప్రణాళికతో ముందుకు. ప్రజలు శభాష్ అనేలా అధికారులు

విధులు నిర్వర్తించాలి : కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

మానకొండూరు, ప్రభాతవార్త : మానకొండూర్ గ్రామ చెరువులో ఈ నెల 23న నిర్వహించనున్న వినాయక నిమజ్జనోత్సవాన్ని బ్రహ్మాండంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. బుధవారం సాయంత్రం మానకొండూరు, కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని చింతకుంట, కొత్తపల్లి ప్రాంతాల్లో వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను కేంద్ర మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జన సమయంలో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈసారి ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్, లైటింగ్, భారీ క్రేన్లు, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు.

గణేష్ నిమజ్జన ప్రాంతాలకు అవసరమైన నీరు

కరీంనగర్‌లోని గణనీయ సంఖ్యలో వినాయక విగ్రహాలు మానకొండూరు చెరువు, చింతకుంట కాకతీయ కెనాల్, కొత్తపల్లి ప్రాంతాల్లో నిమజ్జనం కానున్న నేపథ్యంలో నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ తెలిపారు. భారీ క్రేన్లు.. జాలర్లు సిద్ధం చేయాలి గణేష్ నిమజ్జన ప్రాంతాల్లో అవసరమైన సంఖ్యలో భారీ క్రేన్లు, జాలర్లు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని బండి సంజయ్ అధికారులను ఆదేశించారు. విగ్రహాల నిమజ్జనం సురక్షితంగా జరిగేలా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కరీంనగర్‌లోని సుమారు 50 శాతం వినాయక విగ్రహాలు మానకొండూరు చెరువు వద్ద నిమజ్జనం కానున్నందున అక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని చెప్పారు...

భక్తులకు అన్ని సౌకర్యాలు

గణేష్ నిమజ్జనోత్సవానికి వచ్చే భక్తులకు తాగునీటి వసతి కల్పించాలని, నిమజ్జన ప్రాంతాల్లో తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని మంత్రి సంజయ్ సూచించారు. పరిసరాలను ముందుగానే పరిశుభ్రంగా మార్చి చెత్తాచెదారం, పొదలు, ఇతర వ్యర్థాలు లేకుండా చూడాలని నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. భక్తులు, ప్రజలు రాత్రివేళల్లో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాకపోకలు సాగించేలా అవసరమైన వెలుతురు, ఇతర మోలిక వసతులు కల్పించాలని చెప్పారు...

విద్యుత్ భద్రతపై ప్రత్యేక శ్రద్ధ

నిమజ్జన ప్రాంతాల్లో విద్యుత్‌కు సంబంధించిన ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని బండి సంజయ్ సూచించారు. విద్యుత్ లైన్లు, లైటింగ్ వ్యవస్థలను ముందుగానే పరిశీలించి



భద్రతా ప్రమాణాలను పాటించాలని అధికారులను ఆదేశించారు... ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలువినాయక శోభాయాత్రలు, నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి అన్నారు. ప్రయాణికులు, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్, ఆర్‌అండ్‌బీ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో ముందుగానే ట్రాఫిక్ నియంత్రణ, మళ్లింపు చర్యలను సిద్ధం చేసుకోవాలని చెప్పారు...

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

వినాయక నిమజ్జనోత్సవం విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్, సాగునీటి, విద్యుత్, ఆర్‌అండ్‌బీ, మైనింగ్, రెవెన్యూ, నగరపాలక సంస్థ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని బండి సంజయ్ ఆదేశించారు. నిమజ్జనానికి ముందే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి చివరి నిమిషంలో ఎలాంటి ఇబ్బందులకు అవకాశం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. భారీ క్రేన్లను ఏర్పాటు చేయాలని సంబంధిత మరమ్మత్తు చేసే ఆపరేటర్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నగరపాలక సంస్థ తరఫున గతంతో పోలిస్తే రెట్టింపు స్థాయిలో నిమజ్జనోత్సవ ఏర్పాట్లకు నిధులు కేటాయించినట్లు తెలిపారు...

గత సమస్యలకు చెక్..

ప్రశాంతంగా నిమజ్జనంగతంలో నిమజ్జన సమయంలో ఎదురైన సమస్యలను అధిగమిస్తూ ఈసారి మరింత సమర్థవంతంగా ఏర్పాట్లు చేస్తున్నామని బండి సంజయ్ అన్నారు. భక్తుల భద్రత, సౌకర్యాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ నిమజ్జనోత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామని తెలిపారు. గతంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయో వాటిని దృష్టిలో ఉంచుకుని ఈసారి ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం. వినాయక నిమజ్జనోత్సవాన్ని బ్రహ్మాండంగా నిర్వహిస్తాం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తాం అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, మేయర్ కొలగాని శ్రీనివాస్ డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ ఆర్డీవో షర్మిల, మానకొండూర్ తాహసిల్దార్ విజయ్ కుమార్, సీఐ శ్రీలత, వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఖరీఫ్ 202627 సీజన్లో ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఖరీఫ్ 202627 సీజన్లో ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు బుధవారం రోజున ఖరీఫ్ 202627 సీజన్లో ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ 202627 సీజన్లో ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి ధాన్యం కొనుగోళ్లను ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మాట్లాడుతూ ధాన్యం రవాణా చేసే ప్రతి వాహనానికి జీపీఎస్ ట్రాకర్ తప్పనిసరిగా ఉండాలని, ఓవర్‌లోడ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించ వద్దని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల్లో హమాలీల సమస్య తలెత్తకుండా ముందస్తుగా హమాలీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కేంద్రాల్లో తూకం యంత్రాలు, మాయిశ్చర్ మీటర్లు, ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉండేలా మెట్రాలజీ అధికారులు తనిఖీ చేయాలన్నారు. ఈసారి కొనుగోలు ప్రక్రియలో ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నందున, క్షేత్రస్థాయిలో తాజా ఫొటోలు, వివరాలను మాత్రమే నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వం ఎంపిక చేసిన సన్న రకాల ధాన్యానికి నిబంధనల ప్రకారం బోనస్ అందేలా నాణ్యతను ఏఈఓలు, ఇన్‌చార్జిలు ధ్రువీకరించాలని తెలిపారు. జిల్లాలో ధాన్యం నిల్వకు గోదాము స్థలాన్ని ముందుగానే గుర్తించాలన్నారు. అక్టోబర్ 1, 2026న ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నందున, ఆ నాటికి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, మిల్లుల మ్యాపింగ్, రవాణా, గోదాముల గుర్తింపు తదితర అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ జితేంద్ర ప్రసాద్, జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మంథని జేఎన్టీయూలో సత్ప్రవర్తన పై అవగాహన సదస్సు

రామగిరి ప్రభాతవార్త సీఎంపీఎఫ్ఓ (గోదావరిఖని ప్రాంతీయ కార్యాలయం) ఆధ్వర్యంలో ప్రస్తుతం కొనసాగుతున్న మూడు నెలల విజిలెన్స్ అవగాహన ప్రచారంలో భాగంగా, మంథని జెఎన్‌టియుహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (రివిగిగీబీ గీదినిలీ) లో ఒక సమగ్ర అవగాహన సదస్సును బుధవారం విజయవంతంగా నిర్వహించారు. అవినీతి రహిత సమాజ స్థాపనే ధ్యేయంగా జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు వందలాది మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సమాజంలో పారదర్శకత, జవాబుదారీ తనం మరియు నైతిక పాలనను పెంపొందించడమే ఈ అవగాహన సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది అందరితోనూ ఖిసత్ప్రవర్తన ప్రతిజ్ఞఖి (బ్ల్యూ శ్లి) చేయించారు. ఇది విద్యార్థుల విద్యా విషయాల్లోనే కాకుండా, భవిష్యత్తు వృత్తిపరమైన జీవితంలోనూ నిజాయితీ, నైతిక విలువల పట్ల వారి వ్యక్తిగత, సామూహిక నిబద్ధతను మరింత బలోపేతం చేసింది. సీఎంపీఎఫ్ఓ ప్రాంతీయ అధినేత భరత్ కుమార్ ఎ.వై. అందరితో ఈ సత్ప్రవర్తన ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కమిషనర్॥ డాక్టర్ గోవర్ధన్, కళాశాల అధ్యాపక బృందంతో పాటు సీఎంపీఎఫ్ఓ ప్రతినిధులు శ్యాము గణేశన్, కామేశ్వరరావు, అనిత మరియు రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



ఇక లెక్క మారింది...

రూ.2 వేల లోపు యూపీఐ చెల్లింపులకు ఛార్జ్ లేదు

ఆపై వ్యాపార చెల్లింపులపై 0.4 శాతం ఎండీఆర్

చిన్న వ్యాపారులకు ప్రత్యేక మినహాయింపులు

కొన్ని సేవలకే నిర్ణయించబడిన ప్రత్యేక ఎండిఆర్

వినియోగదారుడిపై డిజిటల్ చెల్లింపుల భారం?

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త: చేతిలో నగదు లేకపోయినా చెల్లింపు ఆగదు... మొబైల్ ఉంటే చాలు, క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే క్షణాలలో డబ్బు చేరిపోతుంది. చిన్న టీ స్టాల్ నుంచి పెద్ద షాపింగ్ మాల్ వరకు... కూరగాయల బండి నుంచి ఆసుపత్రి వరకు... యూపీఐ చెల్లింపులు ప్రజల దైనందిన జీవితంలో భాగమయ్యాయి. ఏ స్మార్ట్ ఫోన్ లో చూసిన భీమ్, ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం, అమెజాన్ పే, ఎయిర్టెల్ పే వంటి యూపీఐ చెల్లింపుల అప్లికేషన్ లు కనిపిస్తాయి. ఈ నేపథ్యంలో యూపీఐ వ్యవస్థలో తాజాగా చోటుచేసుకుంటున్న మార్పులు వినియోగదారులు, వ్యాపారులు, బ్యాంకులు, పేమెంట్ యాప్‌లపై ప్రభావం చూపనున్నాయి.

రూ.2 వేల లోపు యూపీఐ చెల్లింపులకు ఛార్జ్ లేదు....

కొత్త నిబంధనతో అన్ని యూపీఐ చెల్లింపులపైనా ఛార్జీలు వస్తాయని ప్రచారం జరుగుతున్నా, వాస్తవం మాత్రం అది కాదు. 2,000 రూపాయల వరకు వ్యక్తి నుంచి వ్యాపారస్తుడికి చేసే లావాదేవీలకు మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) ఉండదు. అలాగే ఒక వ్యక్తి మరో వ్యక్తికి చేసే వ్యక్తిగత చెల్లింపులు కూడా ఉచితంగానే కొనసాగుతాయి. అంటే స్నేహితుడికి డబ్బు పంపడం, కుటుంబ సభ్యుడికి నగదు బదిలీ చేయడం వంటి సాధారణ వ్యక్తిగత చెల్లింపులపై ఈ కొత్త ఎండీఆర్ ఛార్జ్ లు వర్తించదు.

ఆపై వ్యాపార చెల్లింపులపై 0.4 శాతం ఎండీఆర్....

సోమవారం నుంచి 2,000 రూపాయలకు మించి చేసే కొన్ని వ్యాపార లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్ వర్తించే కొత్త విధానం అమల్లోకి వచ్చింది. ఒక్క లావాదేవీకి గరిష్టంగా 75 వేల రూపాయలు లేదా ఆ పైన చెల్లింపులకు ఈ ఛార్జీ గరిష్ఠంగా 300 రూపాయలకు పరిమితం కానుంది. ఉదాహరణకు రూ. 5,000 విలువైన వస్తువు కొనుగోలుకు యూపీఐ ద్వారా చెల్లిస్తే 0.4 శాతం ప్రకారం రూ. 20 ఎండిఆర్ అవుతుంది. రూ. 10,000కు రూ 40, అదేవిధంగా రూ. 75,000 లేదా అంతకంటే ఎక్కువ లావాదేవీకి గరిష్ఠ పరిమితి కారణంగా ఎండీఆర్ రూ. 300 లే అవుతుంది.

చిన్న వ్యాపారులకు చార్జీలలో వెసులుబాటు...

చిన్న వ్యాపారులపై ప్రభావాన్ని తగ్గించేందుకు మినహాయింపులు ప్రతిపాదించబడ్డాయి. ఒక నెలకు క్యూఆర్ కోడ్ ద్వారా వచ్చే లావాదేవీల మొత్తం ఒక లక్ష రూపాయల వరకు ఉన్న అర్హత కలిగిన చిన్న వ్యాపారులకు ఎండిఆర్ మినహాయింపు ఉంటుందని బ్యాంకింగ్ వర్గాలు చెబుతున్నాయి. టీ దుకాణాలు, చిన్న కిరాణా దుకాణాలు, చిరు వ్యాపారులు, వీధి వ్యాపారులు వంటి వారిపై ఎండీఆర్ భారం తగ్గవచ్చు.

కొన్ని సేవలకే నిర్ణయించబడిన ప్రత్యేక ఎండిఆర్...

రైల్వే, టెలికాం, బీమా, ఇంధనం వంటి కొన్ని సేవా రంగాలకు సాధారణ 0.4 శాతం రేటుకు బదులుగా ప్రత్యేక ఎండిఆర్ నిర్ణయించబడింది. అర్హత కలిగిన రూ. 2,000 దాటిన లావాదేవీలకు కొన్ని ప్రత్యేక విభాగాల్లో ఒక్క లావాదేవీకి రూ.5గా సమానమైన ఫ్లాట్ ఛార్జ్ వర్తిస్తుంది. ఇతర అన్ని వ్యాపారాలకు ఒకే రేటు వర్తిస్తుందని భావించడం కూడా సరికాదు, నిబంధనలను అనుసరించి మార్పులు ఉంటాయి.

వినియోగదారుడిపై డిజిటల్ చెల్లింపుల భారం?

ఎండిఆర్ ను అధికారికంగా వ్యాపారి వైపు విధించినప్పటికీ, ఆ ఖర్చును వ్యాపారి ఎలా నిర్వహిస్తాడన్నది ప్రస్తుతం కీలక అంశముగా మారింది. వ్యాపారి తన లాభంలో నుంచి ఎండీఆర్ ను భరిస్తే వినియోగదారుడిపై ప్రత్యక్ష ప్రభావం ఉండదు. వ్యాపార నిర్వహణ ఖర్చు పెరిగిందని భావించి వస్తువుల ధరలు పెంచితే, పరోక్షంగా ఆ భారాన్ని వినియోగదారుడే భరించే పరిస్థితి ఏర్పడుతుంది. ఎండీఆర్ చార్జీలను వినియోగదారుడి యూపీఐ చెల్లింపుపై ప్రత్యేక ఛార్జీగా చూపించడం, కొత్త విధానాన్ని ప్రతి డిజిటల్ చెల్లింపుపై ఛార్జీగా అర్థం చేసుకోవడం సరైంది కాదని ఆర్థిక రంగ నిపుణులు చెబుతున్నారు. మొత్తానికి డిజిటల్ ఆర్థిక వ్యవస్థ కొత్త దశలోకి అడుగుపెడుతోంది.

భూమి డాక్యుమెంట్లు పోయినాయి

చందుర్తి మండలం ఆశీ రెడ్డి పల్లె గ్రామానికి చెందిన బొజ్జ రాజవ్వ భర్త పెంటయ్య ఇంటి నెంబర్ 3 69 భూమి సర్వే నెంబర్ 400/సి.401/సి భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు నెంబర్,5055/07 అలాగే 5056/2007 మరియు 1211/2009 డాక్యుమెంట్లు నెలరోజుల క్రితం పోయినాయి, డాక్యుమెంట్ దొరికినచో దయచేసి ఈ నెంబర్ కు తెలుపగలరు సెల్ 9701662384

హత్య మిస్టరీని చేదించిన పోలీసులు..

కుటుంబ సభ్యులే సూత్రదారులు.. పాత్రదారులు.. ఎసిపి మాధవి

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం పరిధిలోని తనుగుల గ్రామంలో రెండు రోజుల క్రితం హత్యకుగురై మట్టిలో పూడ్చిపెట్టబడిన వ్యక్తి మృతదేహాన్ని భూమి నుండి తవ్వి పోలీసులు బయటకు తీసారు. అనుమానించినట్లుగానే మృతుడు రాచపల్లి గ్రామానికి ఓజ్జ రాజబాబు (35)ను కన్న తల్లి లచ్చమ్మతో పాటు ఆయన తోబుట్టువులైన అక్క కవిత, బావ శంకర్‌లతో పాటు మరో నలుగురు బంధువులు కలిసి రాజబాబును హతమార్చినట్లు పోలీసుల విచారణలో ఒప్పుకున్నట్లు హుజురాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ వాసంశెట్టి మాధవి, జమ్మికుంట సిఐ రామకృష్ణగౌడ్ తనుగుల గ్రామంలో సంఘటన స్థలం వద్ద విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే... మృతుడు రాజబాబు తల్లి లచ్చమ్మతో కలిసి జమ్మికుంట పట్టణంలో అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నారు. రాజబాబు ఏ పనిచేయకుండా ఇంటి వద్ద ఖాళీగా ఉంటూ మద్యానికి బానిసై కుటుంబీకులతో నిత్యం ఘర్షణ పడుతుండేవాడని పోలీసులు వెల్లడించారు. ఇటీవల తల్లి లచ్చమ్మ తనుగుల గ్రామంలోని కుమార్తె కవిత ఇంటికి వెళ్లింది. రాచపల్లిలో ఉన్న వ్యవసాయ భూమిని అమ్ముదామని తల్లితో కొంత కాలంగా రాజబాబు గొడవ పడుతున్నారు. భూమి అమ్మకుండా అక్క కవిత, బావ శంకర్‌లు అడ్డుపడుతున్నారని వారిపై కోపం పెంచుకున్న రాజబాబు ఈ నెల 7వ తేదిన తనుగుల గ్రామంలోని అక్క కవిత ఇంటికి వెళ్లి తాళం పగులగొట్టి వస్తువులు చిందర వందర చేసి భీభత్సం సృష్టించాడు. ఈ సంఘటనపై కవిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు స్టేషన్‌కు పిలిపించి, మృతుడు రాజబాబుకు కౌన్సిలింగ్ ఇప్పించారు. రెండు రోజులు బాగానే ఉన్నప్పటికి 10వ తేది అక్క ఇంటికి



వెళ్లి గొడవ దిగడంతో తీవ్ర ఆగ్రహానికి గురైన అక్క, బావ, తల్లి ఎలాగైన రాజబాబును చంపివేయాలని నిర్ధారించుకున్నారు. గ్రామంలో శంకర్ స్నేహితులైన చేతి వెంకటేష్, జూపాక సతీష్‌ల సహాయంతో మద్యాహ్నం ఒంటి గంట సమయంలో రాజబాబు కాళ్లు చేతులు మంచానికి కట్టి ఊపిరి ఆడకుండా చేసి ఏడుగురు సభ్యులు హతమార్చినట్లు పోలీసులు వెల్లడించారు. అర్ధరాత్రి సమయంలో మారపెల్లి రాజయ్య, గుంటి శంకర్ సహాయంతో శంకర్ తన సొంత పొలంలో గుంత తీసి మృతదేహాన్ని పూడ్చిపెట్టినట్లు నిందితులు ఒప్పుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఆ తెల్లవారు నుండి రాజబాబు కనిపించడం లేదని ఇంటి యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏడుగురిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎసిపి మాధవి, సిఐ రామకృష్ణ గౌడ్ విలేకరులకు వెల్లడించారు. మృతదేహాన్ని స్థానిక తహసిల్దార్ సుధాకర్ సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. హత్యతో సంబంధం ఉన్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ రామకృష్ణగౌడ్ తెలిపారు.

చీటింగ్ కేసులో
సింగరేణి ఉద్యోగికి మూడేళ్ల జైలు

రూ.3 వేల జరిమానా విధించిన న్యాయస్థానం

గ్రానైట్ వ్యాపారంలో పెట్టుబడికి అధిక లాభాల ఆశ చూపినట్లు ఆరోపణ

రూ.10 లక్షలు తీసుకుని వాటా లేదని తేలడంతో ఫిర్యాదు

బాధితుడిని బెదిరించినట్లు అభియోగం

నేరం రుజువుకావడంతో శిక్ష ఖరారు

గోదావరిఖని,ప్రభాతవార్త: గ్రానైట్ వ్యాపారంలో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించి రూ.10 లక్షలు తీసుకున్న చీటింగ్ కేసులో సింగరేణి ఉద్యోగి రాగుల లక్ష్మీనారాయణకు మూడేళ్ల జైలు శిక్ష, రూ.3 వేల జరిమానా విధిస్తూ గోదావరిఖని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకటసవిన్‌రెడ్డి బుధవారం తీర్పు ఇచ్చారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. గోదావరిఖని 8 ఇంక్లైన్ కాలనీకి చెందిన కాసర్ల సుమన్‌కు తిమ్మాపూర్ మండలంలోని సర్వే నంబర్ 158లో ఉన్న ఎస్సీఆర్ గ్రానైట్ కంపెనీలో తనకు 50 శాతం వాటా ఉందని లక్ష్మీనారాయణ తెలిపాడు. అందులో పెట్టుబడి పెడితే 15 శాతం వాటా ఇస్తానని, అధిక లాభాలు వస్తాయని సుమన్‌ను నమ్మించినట్లు పేర్కొన్నారు.దీంతో సుమన్ తన తండ్రి లింగయ్య సింగరేణి పదవీ విరమణ సమయంలో పొందిన మొత్తంలో నుంచి రూ.10 లక్షలను 2023 లో లక్ష్మీనారాయణకు ఇచ్చినట్లు ప్రాసిక్యూషన్ తెలిపింది. ఇందుకు సంబంధించి బాండ్ పేపర్, ప్రామిసరీ నోట్‌ను కూడా రాసి ఇచ్చినట్లు పేర్కొంది.అయితే గడువు గడిచినా డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో సుమన్ ఆరా తీశారు. గ్రానైట్ కంపెనీలో లక్ష్మీనారాయణకు ఎలాంటి వాటా లేదని తెలిసి ప్రశ్నించగా, తనను చంపుతానని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అప్పటి రెండో పట్టణ ఎస్ఐ కె.భాస్కర్‌రావు ఆధ్వర్యంలో దర్యాప్తు జరగగా, అప్పటి రెండో పట్టణ సీఐ, ప్రస్తుతం హైదరాబాద్ సీసీఎస్‌లో ఏసీపీగా పనిచేస్తున్న చిలుకూరు వెంకటేశ్వర్లు నిందితుడిపై న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు.కేసు విచారణలో కోర్టు డ్యూటీ అధికారి ఎలిగేటి మల్లేశం ఆధ్వర్యంలో సాక్షులను న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు. ప్రస్తుత సీఐ కె.ప్రసాదరావు పర్యవేక్షణలో పోలీసులు కేసు విచారణకు సహకరించారు. గోదావరిఖని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నహేదా ఫర్వీన్ ప్రాసిక్యూషన్ తరఫున వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడిపై నేరం రుజువైనట్లు నిర్ధారించి మూడేళ్ల జైలు శిక్ష, రూ.3 వేల జరిమానా విధించారు.కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు, ప్రాసిక్యూషన్ సిబ్బందిని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

ఆర్థికంగా లేని వారు
ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు

న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి సరిత మ ట్ట

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఆర్థికంగా లేని వారు ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు నని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి సరిత మట్ట పేర్కొన్నారు బుధవారం రోజున జగిత్యాల ప్రత్యేక సబ్ జైలును సందర్శించారు. ఈ సందర్భంగా జైలులోని ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలు,అక్కడ అందుతున్న వివిధ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు చట్టపరంగా అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సహాయం,వారి హక్కులు ఇతర న్యాయ సేవలపై అవగాహన కల్పించారు.ఆర్థిక స్తోమత లేక న్యాయవాదిని నియమించుకోలేని అర్హులైన ఖైదీలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని ఆమె తెలిపారు. ఖైదీలకు నిరంతరం నాణ్యమైన,పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే అందేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జైలు అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ జైలు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



మొదలైన చేయూత పెన్షన్ల పరిశీలన..

రామష్టాపూర్‌లో ఎంపీడీవో ఇ.స్వరూప ఆధ్వర్యంలో పరిశీలన

కొడిమ్యాల, ప్రభాతవార్త: కొడిమ్యాల మండలంలో నూతన చేయూత పెన్షన్ల మంజూరుకు సంబంధించి అర్హత పరిశీలన ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో దరఖాస్తుదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులు, అనర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా రామకిష్టాపూర్ గ్రామ పంచాయతీలో ఎంఎంపీడీవో ఇ.స్వరూప ఆధ్వర్యంలో నూతన చేయూత పెన్షన్ల ఎంక్వైరీ నిర్వహించారు. దరఖాస్తుదారుల వివరాలు, అర్హతలను పరిశీలించి తుది నమోదు చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నూతన చేయూత పెన్షన్లకు సంబంధించిన అర్హత పరిశీలన కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు.



నేరాలు-దారుణాలు

బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య తీవ్ర దిగ్భ్రాంతి



రామగిరి ప్రభాతవార్త : నల్గొండ జిల్లా, తిరుమలగిరి (సాగర్) మండలం, చింతలపాలెం గ్రామంలో వినాయక చవితి రోజున విషాద ఘటన చోటు చేసుకుంది. గ్రామంలోని గణేష్ మండపంలో పూజ విషయంలో ముందుగా తమ మండపంలోనే పూజ చేయాలంటూ కొందరు వ్యక్తులు పూజారి దత్తు ప్రసాద్ (62)తో వాగ్వాదానికి దిగారు. ఆ ఒత్తిడి మరియు గొడవ జరిగిన కొది సేపటికే ఆయన మండపం వద్దే అకస్మాత్తుగా స్పృహ తప్పి పడిపోయారు. వెంటనే ఆసుపత్రికి తరలించే లోపే ఆయన గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కోశాధికారి, పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటనరీ కాలనీ శ్రీ భద్రకాళి ఆలయ ప్రధాన పూజారి డా. సముద్రాల విజయసారథి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. దివంగత దత్తు ప్రసాద్ గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

వృద్ధురాలు బలవన్మరణం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన మల్లెబోయిన మణే వ్వ(64) అనే వృద్ధురాలు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మణెమ్మ గత నాలుగు సంవత్సరాలుగా మతిస్థిమితం సరిగా లేక అనారోగ్యంతో బాధపడుతుందన్నారు.వలు ఆసుపత్రులలో చూపించిన వ్యాధి నయం లేదన్నారు. బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కి చున్నీతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందన్నారు. కూతురు సొప్పరి భాగ్యలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

కిష్టంపేటలో డెంగ్యూ జ్వరం సిరిసిల్ల ఆసుపత్రిలో చికిత్స

చందుర్తి : ప్రభాతవార్త చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో విష జ్వరాలు ప్రబలాయి. గ్రామంలో గసికంటి రాజయ్య (62) కు డెంగ్యూ పాజిటివ్ రావడంతో సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. గ్రామంలో దోమల బెడద తీవ్రంగా ఉండడంతో డెంగ్యూ జ్వరం ప్రబలినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో పారిశుద్ధం లోపించడంతోపాటు దోమల మందు స్ప్రే చేయకపోవడంతో జ్వరాలు ప్రబలుతున్నట్లు తెలిపారు.ఈ విషయమైన చందుర్తి వైద్యాధికారి వేణుమాధవ్ ను వివరణ కోరగా గ్రామంలో గసికంటి రాజయ్యకు డెంగ్యూ పాజిటివ్ వచ్చిన మాట వాస్తవమేనని తెలిపారు.

చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం..

వేములవాడ ప్రభాతవార్త: వేములవాడ పట్టణ చేనేత సహకార సంఘం 79వ వార్షికోత్సవం, సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు హాజరై మాట్లాడారు. నేతన్నలకు ఆర్థిక భరోసాతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో వేములవాడలో నూలు డిపో ఏర్పాటు కావడం చేనేత కార్మికులకు ప్రయోజనకరంగా మారిందన్నారు. గతంలో పెండింగ్‌లో ఉన్న రూ.250 కోట్ల బకాయిలను ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. అర్హులైన చేనేత కార్మికులందరికీ పెన్షన్లు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ సీఈవో సత్యనారాయణ, కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ, మామిడిపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు కొక్కుల శ్రీనివాస్, చేనేత, పద్మశాలి సంఘాల ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.



అంగన్ వాడి టీచర్ దారుణ హత్య

అనుమానమే పెనుభూతమా కట్టుకున్న భార్యను కడతేర్చిన భర్త



కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల ఓ అంగన్వాడీ టీచర్ భర్త చేతిలో దారుణ హత్యకు గురైంది. ఏడడుగులు నడిచి కట్టుకున్న భార్యను కంటికి రెప్పలా చూసుకుంటానని ప్రమాణం చేసిన భర్తే కట్టుకున్న భార్యను కాటికి పంపాడు. పోలీసులు, మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ప్రకాశం రోడ్డుకు చెందిన అన్నం లక్ష్మీ(48) నరేష్ దంపతులకు 30 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి కుమారుడు హరినాత్, కూతురు నవ్య ఉన్నారు. కొడుకు, కూతురు హైద్రాబాద్లో ఉంటూ ఓ ప్రైవేట్ కంపనీలో జాబ్ చేస్తున్నారు. భర్త నరేష్ కథలాపూర్ మండల కేంద్రంలో 133/11 కేవి విద్యుత్ సబ్ స్టేషన్లో వాచ్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. లక్ష్మీ ప్రకాశం రోడ్డు అంగన్వాడీ కేంద్రంలో టీచరుగా పనిచేస్తుండగా, గత 8 నెలలుగా లక్ష్మీ, నరేష్ దంపతుల మధ్య విబేదాలు వచ్చాయి. భార్యపై అనుమానంతో భర్త నరేష్ తరుచూ చంపుతానని బెదిరిస్తు ఉండేవాడని, సూటి పోటీ మాటలతో మానసికంగా వేదింపులకు గురి చేసేవాడన్నారు. తరచూ భర్త చంపుతానని బెదిరిస్తుండడంతో భయందోళనకు గురైన లక్ష్మీ గత కొద్ది రోజులుగా భీమునిదుబ్బ లోని బంధువుల ఇంటిలో అద్దెకు ఉంటూ తన పిల్లలతో కలిసి జీవనం సాగిస్తుంది. ఇటీవల భార్య లక్ష్మీని ఒప్పించి ఇంటికి తీసుకువచ్చిన నరేష్ మళ్లీ వేదింపులకు గురి చేశాడు. బుధవారం ఉదయం ఇంటి వద్ద ఇద్దరి మధ్య తీవ్ర వివాదం జరుగగా, క్షణికావేశానికి లోనైనా భర్త నరేష్ తన మెడలో ఉన్న తువ్వాలును భార్య గొంతుకు బిగించి ఊపిరాడకుండా చేసి హతమార్చాడు. అత్త వెంకట్రాజుకు ఫోన్ చేసి నీ కూతురిని చంపానని శవాన్ని తీసుకపో అని చెప్పి ఇంటి నుంచి పారిపోయాడు. గమనించిన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. హత్య జరిగిన స్థలాన్ని సీఐ లక్ష్మీనారాయణ పరిశీలించారు. మృతురాలు లక్ష్మీ మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లక్ష్మీ బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



అంగన్వాడీలకు రక్షణ కల్పించాలి

అంగన్వాడీ టీచర్‌ను హత్య చేసిన భర్త నరేష్‌ను కఠిన శిక్ష విధించాలని డిమాండ్

కోరుట్లలో జాతీయ రహదారిపై అంగన్వాడీల ధర్నా, రాస్తారోకో

కోరుట్ల, ప్రభాతవార్త : అంగన్వాడీ టీచర్ ను హత్య చేసిన భర్త నరేష్ ను కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ కోరుట్ల పట్టణంలో బుధవారం అంగన్వాడీ టీచర్లు నిరసన తెలిపారు. పట్టణంలోని కొత్త బస్టాండు వద్ద 63వ నంబర్ జాతీయ రహదారిపై భైఠాయించి ధర్నా, రాస్తారోకో చేశారు. కోరుట్లలో అంగన్వాడీ టీచర్ అన్నం లక్ష్మీ హత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. సర్ సర్వే పేరిట అంగన్వాడీ టీచర్లను బలి పశువులను చేస్తున్నారని మండి పడ్డారు. అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వానికి అలుసై పోయారంటూ ధ్వజమెత్తారు. ఎస్ఐర్ సర్వే ప్రొగ్రాంలో అంగన్వాడీలను భాగస్వాములను చేసి మా ప్రాణాలతో చెలగాటం అడుతున్నారని రోదించారు. కేవలం రూ. 13 వేల వేతనంతో పని చేస్తున్న అంగన్వాడీలను 18 గంటల పాటూ పనులు చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్ వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరీ, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుతార రాములు, జిల్లా అధ్యక్షుడు ఏశవేణి గణేష్, ఉపాధ్యక్షుడు మునుగూరి హన్మంతు, నాయకులు దేవదాస్, రామిళ్ల రాంబాబు, ఉస్మాన్, పిట్టల నారాయణ, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మేడిపల్లి ఎస్సై ఎం. శ్రీధర్ రెడ్డి హెచ్చరిక



భీమారం/ మేడిపల్లి, ప్రభాతవార్త : పోలీసు అధికారుల పేర్లు, హోదాలను దుర్వినియోగం చేస్తూ అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మేడిపల్లి ఎస్సై ఎం. శ్రీధర్ రెడ్డి హెచ్చరిం చారు. ఇటీవల సైబర్ కేటుగాళ్లు పోలీస్ అధికారుల పేర్లతో ఫోన్లు చేస్తూ, వివిధ కేసుల పేరుతో బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. పోలీసు అధికారి పేరు, హోదాను ఉపయోగించి అత్యవసర పరిస్థితి అంటూ భయపెట్టినా ముందుగా మేడిపల్లి పోలీస్ స్టేషన్‌ను నేరుగా సంప్రదించి వివరాలను నిర్ధారించుకోవాలని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, సందేశాలకు స్పందించకుండా సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కోరారు.

జోనల్ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఇద్దరి ఎంపిక



భీమారం, ప్రభాతవార్త: జగిత్యాల మినీ స్టేడియంలో బుధవారం నిర్వహించిన ఫుట్‌బాల్ ఎంపికల్లో భీమారం సిద్ధార్థ హైస్కూల్‌కు చెందిన పీ. నిహాన్ష్ పటేల్, ఏ. శ్రీవర్ష జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పల్లికొండ గణేష్ విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల ఎంపికకు కృషి చేసిన పిఈటి సాయినాథ్ను పాఠశాల యాజమాన్యం అభినందించారు.



మధ్యాహ్న భోజన కార్మికుల నిరాహార దీక్షలు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం కింద వంట చేసే కార్మికులకు కనీస వేతనం రూ.10వేలు ఇవ్వాలని, ఇతర డిమాండ్ పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ నాయకుడు సుతారి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కోరుట్ల రెవెన్యూ డివిజన్ కార్యాలయం ముందు రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు ఒక్కరోజు నిరాహార దీక్ష నిర్వహిస్తూ మధ్యాహ్న భోజన కార్మికులకు ఎన్నికల కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పదివేల రూపాయలు అమలు చేయాలని పెరుగుతున్న ధరలకు అనుకూలంగా చార్జీ పెంచాలని, ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పే విధానాన్ని విరమించుకోవాలని కార్మికులతోనే పని చేయించాలని కోడిగుడ్ల ధరలు విపరీతంగా పెరిగిపోతున్న తరుణంలో ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. నిత్యవసర సరుకులను అంగన్వాడి స్కూల్ లకు సరఫరా చేసే విధానాన్ని ఈ ప్రభుత్వ స్కూళ్లకు కూడా అమలు చేయాలని పని భద్రత కల్పించి గుర్తింపు కార్డులు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం భీమా సౌకర్యం కల్పించాలని, అధికారుల పాలకుల ఒత్తిడిలను నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మిడ్ డే మీల్స్ జిల్లా మండల నేతలు సంగం పద్మ, కొంక భాగ్యలక్ష్మి, చలిగార గంగు, పరమేశ్వరి, హైమద్ బేగం, ఏఐటీయూసీ జిల్లా నాయకులు హనుమంతు, శ్రీ గాదే దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమం ఉధృతం చేద్దాం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త : సెప్టెంబర్ 17న సాయుధ పోరాట దినోత్సవం గా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ఈ నెల 11 నుంచి 17 వరకు జరిగే సందర్భంలో బుధవారం రోజున కోరుట్లలో జరిగే ముగింపు సభలో నేతలు పాల్గొని ప్రసంగించారు. ముందుగా తెలంగాణ రైతంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన కరీంనగర్ మొట్టమొదటి పార్లమెంటు సభ్యుడు బద్దం ఎల్లారెడ్డి రావి నారాయణరెడ్డి మగ్గం మొయినుద్దీన్ ఈ పోరాటంలో ముందుగా అమరులైన దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగి, సోయాబుల్లాఖాన్, ధర్మ బిక్షం తదితర నేతలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నేతలు మాట్లాడుతూ నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుల పోరాట ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రం అని వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ తుల రాజేందర్రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యులు సుతారి రాములు, జిల్లా అధ్యక్షులు గణేష్, ఉపాధ్యక్షులు ములుగురి హనుమంతు, ఎండి ఉస్మాన్, కిరణ్, శ్రీ గాదె దేవదాస్, ఏస్నం రాదా, రామిల్ల రాంబాబు, తిప్పర్తి రమేష్, ఎండి సమీర్, అందే వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు



కోరుట్ల వార్త





నీట్ ర్యాంకు సాధించిన విద్యార్థినికి సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త : ఇటీవల విడుదలై నీట్ ఫలితాలలో జాతీయ స్థాయి లో 167144, రాష్ట్ర స్థాయిలో 3288 వ ర్యాంకు తో ఉత్తీర్ణత సాధించిన కోరుట్ల పట్టణం లోని ఝాన్సీ రోడ్ కు చెందిన గుంటుక లింగమూర్తి మమతల పుత్రిక గుంటుక హర్షిణీ ని బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాకల గణేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ హర్షిణీ వైద్య రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని, కోరుట్ల పట్టణానికి గొప్ప పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సొసైటీ డైరెక్టర్ పెద్దబోయిని జెలేందర్, గంగపుత్ర సంఘం నాయకులు పల్లికొండ అంజయ్య, పల్లికొండ ప్రసాద్, పల్లికొండ రవి, పాంపట్టి అరుణ్ కుమార్, పెద్దబోయిని అనిల్ కుమార్, అన్నందాసుల రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళపై జరిగిన దాడిపై పోలీసుల స్పష్టం

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్త అవాస్తవం

మెట్పల్లి డీఎస్పీ ఏ. రాములు



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త : మండలంలోని ఐలాపూర్ గ్రామంలో ఓ మహిళను వివస్త్ర చేసి దాడి దాడి చేశారని సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్త అవాస్తవమని మెట్పల్లి డిఎస్పి ఏ.రాములు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం ఆగస్టు 24న మహిళ మరిది తో ఇంటి నుంచి వెళ్లిపోవడంతో ఆమె భర్త దుర్గయ్య ఆగస్టు 25న కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేస్తూ దర్యాప్తు చేపట్టారు. సెప్టెంబర్ 2న మహిళ, ఆమె మరిది జగిత్యా లపోలీస్ స్టేషన్కు వెళ్లగా ఆమె స్టేట్మెంట్ నమోదు చేసి కౌన్సెలింగ్ ఇచ్చి ఇంటికి పంపగా, ఇరువర్గాల కుల పెద్దల సమక్షంలో పంచాయతీ చేశారు. తాను మరిదితోనే ఉంటానని మహిళ తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. మరిది వద్ద ఉంటున్న సమయంలో ఆయన మొదటి భార్య బంధువులు తనపై దాడి చేసి, ముఖంపై కారం చల్లినట్లు మహిళ ఫిర్యాదు చేసిందని, దీంతో సెప్టెంబర్ 15న కోరుట్ల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, నిందితుల పైచట్టపరమైన చర్యలు చేపట్టినట్లు డీఎస్పీ తెలిపారు. కానీ సోషల్ మీడియాలో ఆ మహిళ యొక్క మర్మాంగాల మీద కూడా భర్త తరపు బంధువులు కారం చల్లి ఆమెను వివస్త్రను చేశారని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నదని, అది పూర్తిగా అవాస్తమని తెలిపారు. ఆధారాల ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని డిఎస్పి హెచ్చరించారు

ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త : కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామం లోనీ బుధవారం రైతువేదిక లో ఆత్మ అధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగు పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నాగమణి మాట్లాడుతూ పంటమార్పిడిలో భాగంగా రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని ఆయిల్ పామ్ సాగు రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని, మండలంలో ఆయిల్ పామ్ తోటలు నాటిన రైతుల తోటల్లో దిగుబడులు మొదలై ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం కొనుగోలు జరుగుతుందని, గెలలు వచ్చిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బడుగు భూమేష్ , ఆత్మ బిఎఫ్ఏ సి మెంబెర్ ఏఈవో అనిల్, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ భరత్, రైతులు పాల్గొన్నారు



సింగరేణి భూముల్లో గిరిజనుల నివాసమా?

రాజీవ్‌నగర్ లంబాడి తండాలో ఎస్టీ కమిషన్
క్షేత్రస్థాయి పరిశీల50 ఏళ్లుగా నివసిస్తున్నామంటున్న తండావాసులు
భూ రికార్డులు, హక్కులపై అధికారుల నుంచి వివరాల సేకరణ
సింగరేణి సీఎండీకి లేఖ రాస్తాంకమిషన్ సభ్యులు

గోదావరిఖని, ప్రభాతవార్త: రాజీవ్‌నగర్ లంబాడి తండా భూ సమస్యపై జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టి సారించింది. రామగుండం మండలం 8 ఇంక్లైన్ కాలనీ పరిధిలోని తండాను కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ బుధవారం సందర్శించారు. కమిషన్‌కు అందిన ఫిర్యాదుల ఆధారంగా క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. తండావాసులతో మాట్లాడి భూముల వివాదానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు...ఐదు దశాబ్దాలుగా నివాసం...తండాలోని ప్రజలు సుమారు 50 ఏళ్లుగా ఇక్కడే నివాసం ఉంటున్నట్లు కమిషన్ సభ్యుడి దృష్టికి తీసుకెళ్లారు. తాము నివసిస్తున్న భూములకు సంబంధించి ప్రస్తుతం వివాదం నెలకొన్నట్లు వివరించారు. దీంతో భూముల స్వరూపం, అందుబాటులో ఉన్న రికార్డులు, హక్కులకు సంబంధించిన అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అధికారులకు ఇప్పటికే నోటీసులు...

8 ఇంక్లైన్ కాలనీ పరిధిలోని కొన్ని కేసులు కమిషన్ దృష్టికి వచ్చాయని హుస్సేన్ నాయక్ తెలిపారు. వీటిపై సంబంధిత అధికారులకు ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. ఫిర్యాదుల్లో పేర్కొన్న అంశాలకు క్షేత్రస్థాయి పరిస్థితులకు పొంతన ఉందా? భూములకు సంబంధించిన రికార్డులు ఏమి చెబుతున్నాయి? అనే విషయాలపై వివరాలు సేకరించినట్లు తెలిపారు....



సీఎండీకి లేఖ....

సింగరేణి సంస్థకు పెద్దఎత్తున భూములు ఉన్నాయని, అవసరం లేకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దని హుస్సేన్ నాయక్ సూచించారు. రాజీవ్‌నగర్ తండా భూ సమస్యపై సింగరేణి సీఎండీకి లేఖ రాస్తామని వెల్లడించారు. సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు.

12 ఏళ్ల నిబంధనపై పరిశీలన....

ఒక ప్రాంతంలో 12 ఏళ్లుగా నివాసం ఉంటే హక్కులు పొందే అంశానికి సంబంధించి చట్టపరమైన నిబంధనలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే తండా భూములకు అవి ఏ మేరకు వర్తిస్తాయి? భూ రికార్డుల్లో పరిస్థితి ఏమిటి? తదితర అంశాలను పరిశీలించాల్సి ఉందన్నారు. అన్ని వివరాలను పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.పర్యటనలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె. అరుణశ్రీతో పాటు రెవెన్యూ, సింగరేణి, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి
సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలో మొత్తం సుమారు 7.9 లక్షల జనాభా ఉండగా, అందులో సుమారు 12 వేల మంది ఎస్టీ జనాభా ఉన్నారని, ప్రధానంగా ఎరుకల, లంబాడా సామాజిక వర్గాల వారు ఉన్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఎస్టీ జనాభాలో అధిక శాతం కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నందున వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెఢడించారు. పెద్దపల్లి జిల్లాలో ఎస్టీ వర్గాలకు 204 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 46 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి అర్హులైన లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో ప్రయోజనం అందజేస్తామని పేర్కొన్నారు. సమీకృత కలెక్టరేట్‌లో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్, ఎస్టీ కమిషన్ డైరెక్టర్ పి. కళ్యాణ్ రెడ్డి, అదనపు కలెక్టర్లు జె. అరుణ శ్రీ, బి. శ్రీరాములు, డీసీపీ రాంరెడ్డి, గిరిజన అభివృద్ధి అధికారి సంగీత, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు..

సుల్తానాబాద్, ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయాలని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ సూచించారు. బుధవారం సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని 7వ వార్డులో కొనసాగుతున్న సర్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు ఆదేశాల మేరకు 7వ వార్డు కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్ ఆధ్వర్యంలో జరుగుతున్న సర్ కార్యక్రమం తీరును చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా విధులు నిర్వహిస్తున్న బీఎల్ఓలతో మాట్లాడి ఓటర్ల వివరాల నమోదు, పరిశీలన ప్రక్రియపై ఆరా తీశారు. సర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం సక్రమంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ ఈర్ల స్వరూప శేఖర్, 15వ వార్డు కౌన్సిలర్ గాదాసు మంజుల రవీందర్, జి పి ఓ మహేందర్‌రెడ్డి, బీఎల్ఓలు, ప్రజలు పాల్గొన్నారు.





భీమన్న హుండీకి
రూ. 1.91 కోట్ల భారీ ఆదాయం..

వేములవాడ ప్రభాతవార్త: వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి శ్రావణ మాసం సందర్భంగా భక్తుల నుంచి భారీగా హుండీ ఆదాయం సమకూరింది. గత 28 రోజులుగా భక్తులు సమర్పించిన హుండీ కానుకల లెక్కింపు బుధవారం ప్రారంభమైంది. తొలి రోజు లెక్కింపులోనే రూ.1,91,64,681 నగదు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.బంగారం, వెండి కానుకలుహుండీ లెక్కింపులో నగదుతో పాటు 119 గ్రాముల 500 మిల్లీగ్రాముల మిశ్రమ బంగారం, 9 కిలోల 800 గ్రాముల మిశ్రమ వెండి లభించినట్లు తెలిపారు. అధికారుల పర్యవేక్షణలో లెక్కింపుహుండీ లెక్కింపు ప్రక్రియను ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి, కరీంనగర్ దేవాదాయ శాఖ ఏసీ కార్యాలయ పరిశీలకులు శ్రీ రాజమోళి, ఆలయ డీఈవో శ్రీ ప్రతాప్ నవీన్ కుమార్ పర్యవేక్షించారు. సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, పోలీసులు, శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్లాంటేషన్ మొక్కలు తొలగించిన వారికి
రూ. 72,000 జరిమానా

బోయిన్ పల్లి ప్రభాత వార్త బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని నాగలమల్లాల - విలాసాగర్ రోడ్డు మార్గంలో రోడ్డుకు ఇరువైపులా నాటిన అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలను జేసీబీతో అక్రమంగా తొలగించినందుకు గాను సంబంధిత వ్యక్తులపై గ్రామ పంచాయతీ తరఫున కఠిన చర్యలు తీసుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. మొత్తం 36 మొక్కలను తొలగించినందుకు గాను, ఒక్కో మొక్కకు ..2,000 చొప్పున మొత్తం ..72,000 (డెబ్భై రెండు వేల రూపాయలు) జరిమానా విధించి, జేసీబీ యజమాని పూడరి రవి, హెల్పర్ జి. శ్యాంబాబు (SLV Stonex / హర్షవర్ధన్ రెడ్డి)ల వద్ద నుండి పంచాయతీ రసీదు (నం. 4320) ద్వారా నగదును వసూలు చేసి జమ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా నాటిన హరితహారం అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలను ఎవరైనా నరికివేసినా లేదా తొలగించినా వారిపై చట్టపరమైన కఠిన చర్యలతో పాటు భారీగా జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. గ్రామ పరిధిలోని చెట్లను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు.

ఈపీఎఫ్ వేతన పరిమితి పెంపుపై హర్షం



గోదావరిఖని, ప్రభాతవార్త: ఉద్యోగుల భవిష్య నిధి సంస్థలో తప్పనిసరి వేతన పరిమితిని నెలకు రూ.15 వేల నుంచి రూ.25 వేలకు పెంచుతూ కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయంపై భారతీయ మజ్దూర్ సంఘ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి సాయవేణి సతీష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల దేశవ్యాప్తంగా 51 లక్షల మందికిపైగా అదనపు ఉద్యోగులు తప్పనిసరి భవిష్య నిధి పరిధిలోకి వస్తారని తెలిపారు.వేతన పరిమితి పెంపుతో మరింత మంది కార్మికులకు భవిష్య నిధి, పింఛను, బీమా వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. పెరుగుతున్న వేతనాలకు అనుగుణంగా కార్మికులకు పదవీ విరమణ అనంతర ఆర్థిక భద్రత కల్పించే దిశగా ఈ నిర్ణయం కీలక ముందడుగు అని అన్నారు.వేతన పరిమితి పెంచాలని బీఎంఎస్ చాలా కాలంగా చేస్తున్న పోరాటాలు, వినతుల ఫలితంగానే ఈ నిర్ణయం వచ్చిందని సాయవేణి సతీష్ పేర్కొన్నారు. కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులోనూ సామాజిక భద్రతా పథకాలను మరింత బలోపేతం చేయాలని కోరారు. కేంద్రం నిర్దేశించిన వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి అనుగుణంగా కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.



టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

జిల్లా స్థాయి ర్యాంకింగ్ పోటీల్లో మూడు పతకాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త: టేబుల్ టెన్నిస్ పోటీల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇటీవల సుల్తానాబాద్‌లోని ఎస్ఎన్ఆర్ స్పోర్ట్స్ అకాడమీలో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా స్థాయి ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో ముగ్గురు విద్యార్థులు పతకాలు సాధించి 17న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ పోటీలకు అర్హత సాధించారు.15 సంవత్సరాల బాలుర విభాగంలో ఎన్. సహర్ష్ బంగారు పతకం సాధించాడు. 13 సంవత్సరాల బాలుర విభాగంలో పి. కౌశిక్, శ్రీతన్ దీక్షన్ కాంస్య పతకాలు సాధించారు. వీరి ప్రతిభకు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల విజయంపై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణ ప్రియ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను పోటీలకు సిద్ధం చేసిన టేబుల్ టెన్నిస్ కోచ్ సత్యనారాయణను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, పీఈటీలు సతీష్, జ్యోతి పాల్గొన్నారు.

శాంతియుత ఆందోళనల అణచివేత
ప్రజాస్వామ్య హక్కులపై దాడే

పెద్దపల్లి, ప్రభాతవార్త: శాంతియుత ఆందోళనల అణచివేత ప్రజాస్వామ్య హక్కులపై దాడేనని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధ విధానాలు, అణిచివేత ధోరణికి వ్యతిరేకంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం సామూహిక నిరసన దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు, వివిధ రంగాల శ్రామికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై చేపడుతున్న శాంతియుత నిరసనలను ప్రభుత్వం అణచివేయడం ప్రజాస్వామ్య హక్కులపై ప్రత్యక్ష దాడి అని తీవ్రంగా విమర్శించారు. ప్రజా సంఘాల నాయకులను అక్రమంగా గృహ నిర్బంధాలు చేయడం, ధర్నా చౌక్ వినియోగంపై ఆంక్షలు విధించడం హేయమైన చర్యలని మండి పడ్డారు. ఈ దీక్షలకు రైతు సంఘం జిల్లా బాధ్యులు వై. యాకయ్య, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కళ్లేపల్లి అశోక్, ఎసఎఫఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మద్దతు తెలిపి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, ఉపాధ్యక్షులు ఎం. రామాచారి, సహాయ కార్యదర్శులు జీ. జ్యోతి, సీపెల్లి రవీందర్, తాండ్ర అంజయ్య, రాజమల్లు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



డాక్టర్ రఘు కుటుంబాన్ని పరామర్శించిన కల్వకుంట్ల కవిత

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ తెలంగాణ రక్షణ సేన ఇన్‌చార్జీ డాక్టర్ రఘు కుటుంబాన్ని పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరామర్శించారు. ఇటీవల డాక్టర్ రఘు తల్లి పుష్పలత మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలోని డాక్టర్ రఘు నివాసానికి వెళ్లిన కవిత.. పుష్పలత చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ రఘు, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, పుష్పలత మృతిపై సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జీ పునుగోటి పవన్‌రావు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నవీన్ ఆచారి, ఇస్మాయిల్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





పోషకాహారంతో ఆరోగ్యానికి మేలు

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త

మహిళలు,గర్భిణీ స్త్రీలు, బాలింతలు సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుందని అంగన్వాడీ సూపర్వైజర్ హేమలత అన్నారు. మండలంలోని పాటిమీది తండా గ్రామ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి సూపర్వైజర్ హేమలత బాలామృతంతో చేసే లడ్డూలు, చపాతీలు, వివిధ రకాల వంటకాల గురించి గర్భిణీలు, బాలింతలు, తల్లులు,పిల్లల సంరక్షకులకు అవగాహన కల్పించి, మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలు తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు వచ్చి పూర్వ ప్రాథమిక విద్యను నేర్చుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ హపావత్ రాజు,ఉప సర్పంచ్ రమేష్,పంచాయతీ కార్యదర్శి వినయ్ కుమార్,జిపిఒ రాజేశం,అంగన్వాడీ టీచర్లు ప్రమీల, శ్రీదేవి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లిలో పట్టపగలు ఇంట్లో చోరీ

ఆరు తులాల బంగారం అపహరణ

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలోని రెడ్డి కాలనీలో పట్టపగలు ఓ ఇంట్లో చోరీ జరిగిన ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం.. రెడ్డి కాలనీకి చెందిన రాగుల మారుతీ మోటార్ మెకానిక్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం ఉదయం సుమారు 11 గంటలకు మారుతీ తన భార్యతో కలిసి స్టీల్ సామాను కొనుగోలు చేసేందుకు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లారు. మధ్యాహ్నం సుమారు 2 గంటలకు తిరిగి ఇంటికి వచ్చేసరికి తలుపుల తాళాలు పగులగొట్టి ఉండటాన్ని గుర్తించారు. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉండటంతో పాటు సామగ్రి చిందరవందరగా కనిపించింది. బీరువాలో దాచిన సుమారు 6 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చోరీకి గురైన వాటిలో బంగారు నెక్లెస్, కమ్మలు, బుట్టలు, మాటిలు, ఉంగరం తదితర ఆభరణాలు ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు మెట్‌పల్లి ఎస్సై కిరణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

భూముల రీ సర్వే సక్రమంగా చేయాలి

వీర్నపల్లి, సెప్టెంబర్ 16,ప్రభాత వార్త వీర్నపల్లిలో మండల లో భూముల రీసర్వే ప్రక్రియ తదితర అంశాలపై బుధవారం గ్రామసభ నిర్వహించగా, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. భూముల వివరాల నమోదును లక్ష్యం నిర్దేశించుకుని, రీ సర్వే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో సర్వే చేసే ముందు రైతులకు సమాచారం చేరవేయాలని ఆదేశించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





ప్రతి ఎక్స్‌ప్రెస్ రైలుకు హాల్ట్ ఇవ్వాలి

చైర్‌పర్సన్ మైలారపు లింబాద్రికి

నియోజకవర్గ సాధన సమితి వినతి

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త :

మెట్ పల్లి రైల్వే స్టేషన్ మీదుగా రాకపోకలు సాగించే ప్రతి ఎక్స్‌ప్రెస్ రైలుకు మెట్టుపల్లి స్టేషన్‌లో హాల్ట్ కల్పించాలని కోరుతూ మెట్ పల్లి నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారపు లింబాద్రికి బుధవారం వినతిపత్రం అందజేశారు. మెట్ పల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిలుపుదల కల్పించాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. ప్రతిరోజూ విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, రైతులు, ప్రజలు వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ సమస్యను రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మెట్టుపల్లిలో అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ కల్పించేలా కృషి చేయాలని చైర్‌పర్సన్‌ను కోరారు. మున్సిపల్ పాలకవర్గంలో తీర్మానం చేసి సంబంధిత రైల్వే మంత్రి, స్థానిక ఎంపీ ధర్మపురి అర్వింద్, రైల్వే అధికారులకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షుడు తోకల సత్యనారాయణ, నాంపల్లి గట్టయ్య, దేశ రాజు దేవలింగం, అచ్చ లింగం, గుంటుక సదాశివ్, మార్గం లింగారెడ్డి, బొక్కినపల్లి నాగరాజు, నిరటి రాజేందర్, అంబల్ల జగదీశ్వర్, సుంకే అశోక్, గుర్రాల విక్రమ్, గజ్జెల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లా పౌల్ట్రీ యూనియన్ అధ్యక్షుడిగా నవీన్ రెడ్డి ఘనవిజయం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా పౌల్ట్రీ యూనియన్ అధ్యక్షుడిగా పూడుకారపు నవీన్ రెడ్డి అత్యధిక మెజారిటీతో ఎన్నికయ్యారు. బుధవారం మెట్‌పల్లి పట్టణంలో జరిగిన యూనియన్ ఎన్నికల్లో జిల్లాలోని పౌల్ట్రీ రంగ ప్రతినిధులు, సభ్యులు పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ పోటీలో పూడుకారపు నవీన్ రెడ్డి, నల్ల తిరుపతిరెడ్డి బరిలో నిలిచారు. కాగా నవీన్ రెడ్డికి పౌల్ట్రీ రైతులు వ్యాపారు సభ్యుల నుంచి విశేష మద్దతు లభించడంతో ఆయన తన సమీప ప్రత్యేథిపై 45 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నవీన్ రెడ్డిని పౌల్ట్రీ రంగానికి చెందిన ప్రముఖులు, సభ్యులు, అభిమానులు అభినందించారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పౌల్ట్రీ రైతులు, వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను యూనియన్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సభ్యులందరినీ కలుపుకొని పౌల్ట్రీ రంగ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

మెట్‌పల్లి వార్త



అంగన్వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి : సిడిపివో తాళ్ళ పద్మ

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

అంగన్వాడీ కేంద్రాలలో అందించే సేవలను బాలింతలు,గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని సిడిపివో తాళ్ళ పద్మ అన్నారు.పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెల్లుల్ల సెక్టార్ పరిధిలోని మెట్లచిట్టాపుర్ గ్రామంలో బుధవారం అంగన్వాడీ టీచర్లు పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా సిడిపివో పద్మ మాట్లాడుతూ..అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువలు గల ఆహారం అందించబడుతున్నదని, గర్భిణీ స్త్రీలు,బాలింతలు ఇట్టి ఆహారం తీసుకోవాలని పేర్కొన్నారు.అనంతరం అంగన్వాడీ లబ్ధిదారులకు పౌష్టికాహారంపై సలహా లు సూచనలు,బాలమృతం, బాలామృతం ప్లస్ పై సిడిపివో అవగాహన కల్పించారు.అంగన్వాడీ సూపర్వైజర్ షమీం సుల్తానా మాట్లాడుతూ.. తక్కువ ధరలలో దొరికే ఆకుకూరలు, కూరగాయలను, పండ్లను రోజు వారి ఆహారంగా తీసుకోవాలని , వ్యక్తిగత పరిశుభ్రత గురించి, ప్రీస్కూల్ కు పిల్లలను ఐదు సంవత్సరాలు వచ్చేవరకు అంగన్వాడీ కేంద్రానికి పంపాలని తల్లులను కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ సుంకెట అరుణ గంగధర్,వైద్య సిబ్బంది అఖిల,అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి,ప్రమీల,బేబీ, పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం.

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

విద్యార్థులు క్రీడలలో నిరంతరం సాధన చేయడం వల్ల ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.మండలంలోని వెల్లుల్ల గ్రామంలో మండల స్థాయి ఎస్జిఎఫ్ క్రీడా పోటీలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం ప్రారంభిం చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని,క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన,జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ,ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు ఎమ్మెల్యే సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని,వారికి సరైన ప్రోత్సాహం,శిక్షణ అందిస్తే జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించగలరని,విద్యార్థులు తమకు ఇష్టమైన క్రీడలో నిరంతరం సాధన చేస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం క్రీడాకారులను ఎమ్మెల్యే పరిచయం చేసుకుని,క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిరెడ్డి రాజశేఖర రెడ్డి, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి,జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి,వార్డ్ సభ్యులు హరీష్,రవి,ముబీన్, భూమేష్,పెటా టి ఎస్ జిల్లా కార్యదర్శి అశోక్,ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి కొమురయ్య,జ్ఞానేశ్వర్, రాజేష్,తదితరులు పాల్గొన్నారు.



మట్టి విగ్రహాలకు మంగళం... పీఓపి విగ్రహాలకే మొగ్గు!

ప్రచారం కొండంత అమలు మాత్రం గోరంత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త : మండలంలోని ఆయా గ్రామాల్లో గణేష్ నవరాత్రుల సందర్భంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న మండపాల వద్ద వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు.మండలములో 35 గ్రామాలుండగా గ్రామానికి కనీసం 4 నుండి 5 వినాయక విగ్రహాలను నిర్వాహకులు ప్రతిష్ఠించారు. అయితే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం, పర్యావరణ పరిరక్షణ వేత్తలు చేస్తున్న సూచనలు ఆచరణలో కనిపించడం లేదు.మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని అధికారులు,పర్యావరణ ప్రేమికులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నా..కొన్ని గ్రామాల్లో అక్కడక్కడ మట్టి విగ్రహాలు తప్ప చాలా మంది నిర్వాహకులు మాత్రం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ),రసాయన రంగులతో తయారైన విగ్రహాల వైపే మొగ్గు చూపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.పీఓపీ విగ్రహాలను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలుష్యం పెరిగే అవకాశం ఉంది.రసాయన రంగుల్లోని హానికర పదార్థాలు నీటిలో కలవడంతో జలచరాలకు,పర్యావరణానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.

మట్టి విగ్రహాలే మేలు ..

మట్టి విగ్రహాలతో నిమజ్జనం చేస్తే పర్యావరణానికి మేలు జరుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాల్లో మట్టి విగ్రహాల వినియోగంపై మరింత అవగాహన కల్పించి,పర్యావరణ పరిరక్షణపై యువత ప్రత్యేక దృష్టి సారించాలని పర్యావరణ ప్రేమికులు సూచిస్తున్నారు.

రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్య కోరలు ..

రోజురోజుకూ పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు యువత ముందుండాలని ప్రజలు కోరుతున్నారు.వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలనే ప్రోత్సహించాలని సూచించారు.పీఓపీ విగ్రహాలు,రసాయన రంగులతో పర్యావరణానికి కలిగే నష్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.చెరువులు,కుంటలను పరిశుభ్రంగా ఉంచేందుకు యువత చొరవ చూపాలని తెలిపారు.

పర్యావరణ పరి రక్షణతోనే దేశ భవిష్యత్ ..

పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని పేర్కొంటున్నారు.ప్రతి గ్రామంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.యువత ముందుగు వేస్తే పర్యావరణ పరిరక్షణలో మంచి మార్పు సాధ్యమవు తుందని మండల పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.





గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టర్ గరిమా అగర్వాల్

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త: జిల్లా కేంద్రంలో జరగనున్న వినాయక నిమజ్జన వేడుకలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని మానేరు తీరం బ్రిడ్జి సమీపంలో చేపడుతున్న నిమజ్జన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితెతో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ, భక్తిశ్రద్ధలతో విగ్రహాల తరలింపును వైభవంగా నిర్వహించాలని సూచించారు. వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకు ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు అధికార యంత్రాంగానికి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయ వంతం చేయాలన్నారు. భారీ విగ్రహాల కోసం తగినన్ని క్రేన్లు, అత్యవసర వైద్య శిబిరాలు, అగ్నిమాపక శకటాలను సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, ఆర్డీవో శ్రీధర్‌బాబు, డీఎస్పీ నాగేంద్రాచారి, ఇరిగేషన్ ఈఈ దయాకర్, జిల్లా వైద్యాధికారిణి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా మత్స్యశాఖ అధికారిణి సౌజన్య, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

కరకట్ట పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త: సిరిసిల్ల పట్టణంలోని మానేరు వాగు తీరాన చేపట్టిన కరకట్ట నిర్మాణ పనులను ఎలాంటి జాప్యం లేకుండా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ అధికారులను ఆదేశించారు. బుధవారం తంగళ్లపల్లి బ్రిడ్జి నుంచి సుమారు మూడు కిలోమీటర్ల మేర శరవేగంగా సాగుతున్న కరకట్ట పనులను నీటి పారుదల శాఖ, మున్సిపల్ అధికారులతో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వరద ముంపు నివారణకు ఈ కరకట్ట నిర్మాణం ఎంతో కీలకమైనందున, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ గడువులోగా పూర్తి చేయాలన్నారు. నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో ఉంటూ పనులను పర్యవేక్షించాలని, ఎక్కడా పనులకు ఆటంకం కలగకుండా వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆర్డీవో శ్రీధర్‌బాబు, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి దయాకర్, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.



వల్లంపట్లలో పోషణ మాసోత్సవం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త మండలంలోని వల్లంపట్ల అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, మహిళలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన సమతుల ఆహారం,ఆరోగ్య పరిరక్షణపై వివరించారు. చిన్నారుల ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు చిత్ర రేఖ, దొడ్ల రేఖ,వార్డు సభ్యులు వెన్నెల, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సర్పంచ్ మోర లక్ష్మీ రాజం,స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులతో కలిసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేరుతుందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లు మంజూరు చేసి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోర లక్ష్మీరాజం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,కాంగ్రెస్ నాయకులు మచ్చ శ్రీనివాస్, లింగాల భూపతి,సామల గణేష్, రాపల్లి ఆనందం, సుద్దాల శ్రీనివాస్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

దుబాయ్‌లో తంగళ్లపల్లి వాసి మృతి



తంగళ్ళపల్లి,ప్రభాతవార్త తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన వల్లేపు రవి (40) ఉపాధి కోసం ఈ నెల 10న దుబా య్‌లోని అబుదాబికి వెళ్లారు. అనారోగ్య కారణాలతో ఈ నెల 15 న మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య,ఇద్దరు కుమారులు,ఓ కుమార్తె ఉన్నారు.కుటుంబ పెద్ద దిక్కును కోల్పోవడంతో విషాదం నెలకొంది.ప్రభుత్వం స్పందించి మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించేందుకు చర్యలు చేపట్టాలని,బాధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



సిరిసిల్ల వార్త

బహిరంగ సభను విజయవంతం చేయాలి



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలనీ సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి డిమాండ్ చేశారు. మంగళవారం సుభాష్ నగర్ లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పంతం రవి , గుంటి వేణు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు తెలిసేలా పాఠ్యాంశాలలో చేర్చాలన్నారు . కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి కామ్రేడ్ సింగిరెడ్డి భూపతిరెడ్డి కాంస్య విగ్రహాలను సిరిసిల్లలో ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను రాజన్న సిరిసిల్ల జిల్లాలో వారం రోజులుగా ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు. హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే భారీ ముగింపు బహిరంగ సభకు ఈ ప్రాంత ప్రజలు అత్యధికంగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు మీసం లక్ష్మణ్, సోమ నాగరాజు, విద్యార్థి సంఘం నాయకులు రాకేష్, సదానందం పాల్గొన్నారు

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానం



ఇల్లంతకుంట, ప్రభాతవార్త : ఇల్లంతకుంట మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్,ఆదర్శ పాఠశాల,గురుకుల,కస్తూర్బా పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల్లో 28 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎంపికైన వారిని అవార్డులతో సత్కరించారు.విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడంతో పాటు పాఠశాలల అభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయులను గుర్తించి ఈ అవార్డులకు ఎంపిక చేసినట్లు ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఉత్తమ ఉపాధ్యాయుల సేవలను అభినందించారు.అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త: గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రాచారి పిలుపునిచ్చారు. స్థానిక లహరి బ్యాంక్వెట్ హాల్‌లో ఆర్డీవో శ్రీధర్ బాబుతో కలిసి వివిధ శాఖల అధికారులు, పీస్ కమిటీ, ఉత్సవ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని, మండపాలు మరియు నిమజ్జన ఊరేగింపుల్లో డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిర్దేశిత సమయానికే నిమజ్జనం పూర్తి చేయాలన్నారు. మానేరు తీరంతో పాటు మండల కేంద్రాల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు ఆర్డీవో శ్రీధర్ బాబు తెలిపారు. మున్సిపల్ శాఖ తరఫున క్రేన్లు, లైటింగ్, తాగునీరు ఏర్పాటు చేస్తున్నామని కమిషనర్ ఖదీర్ పాషా పేర్కొనగా, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా నాణ్యమైన వైరింగ్ వాడాలని విద్యుత్ అధికారులు సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో 24 గంటలూ అంబులెన్సులు, వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐలు శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, ఎస్సైలు, పలు శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



సకాలంలో రుణాలు అందజేయాలి

అర్హులైన లబ్ధిదారును ఎంపిక చేయాలి

అడిషనల్ కలెక్టర్ బి రాజా గౌడ్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందించేందుకు బ్యాంకర్లు, ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అడిషనల్ కలెక్టర్ బి.రాజ గౌడ్ ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన జూన్ త్రైమాసిక జిల్లా డిసిసి/డిఎల్ ఆర్ సి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమావేశానికి సరైన సమాచారంతో రాని బ్యాంకర్ల వైఖరిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ,మున్ముందు ఇలాంటివి పునరావృతం కాకూడదని హెచ్చరించారు.జిల్లా లీడ్ బ్యాంక్ నివేదిక ప్రకారం జూన్ 30 నాటికి జిల్లాలో మొత్తం 18,484.76 కోట్ల బ్యాంకింగ్ వ్యాపారం నమోదైంది. ఇందులో 7,784.51 కోట్ల డిపాజిట్లు,10,700.25 కోట్ల అడ్వాన్సులు ఉన్నాయి.సిడి నిష్పత్తి 137.46 శాతంగా నమోదవ్వగా,ప్రాధాన్యతా రంగానికి 6,887.09 కోట్లు పంపిణీ చేశారు.ఇందులో ఒక్క వ్యవసాయ రంగానికే 5,278.66 కోట్లు కేటాయించారు. అలాగే ఎంఎస్ఎంఈకి 869.75 కోట్లు,బలహీన వర్గాలకు 4,270.93 కోట్లు,మహిళా లబ్ధిదారులకు 3,510.97 కోట్ల రుణాలు అందించారు. 202627 వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా నిర్ణయించిన రూ. 9,617.43 కోట్ల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 2,291.78 కోట్లు సాధించినట్లు అడిషనల్ కలెక్టర్ వెల్లడించారు. ఇందులో ప్రాధాన్యతా రంగానికి 1,515.47 కోట్లు, వ్యవసాయ రుణాల కింద 1,164.57 కోట్లు, ఎంఎస్ఎంఈకి 310.56 కోట్లు,స్వశక్తి సంఘాలకు 263.85 కోట్లు ఇచ్చారు.వీటితో పాటు ముద్ర పథకం ద్వారా 3,691 మందికి 62.97 కోట్లు, పిఎం ఎఫ్ ఎం ఈ పథకంలో 402 మందికి 18 కోట్ల రుణాలు మంజూరు చేశారు.ప్రస్తుతం జిల్లాలో 26 బ్యాంకులకు చెందిన 135 శాఖలు సేవలందిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, ఆర్బీఐ ఎల్డీఓ యశ్వంత్ సాయి, నాబార్డ్ డిడిఎం దిలీప్ చంద్ర,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ అరుణ సవిత,ఎస్బీఐ,టిజీబి రీజనల్ మేనేజర్లు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం::

జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్..



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17న జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ (ఐ డి ఓ సి)లో ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఒక ప్రకటన లో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17, 2026న ఉదయం 10.00 గంటలకు జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకావిష్కరణతో పాటు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వివిధ కార్యక్రమాలను నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ఐ డి ఓ సి ప్రాంగణంలో జాతీయ పతాకా విష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యత, తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం ప్రజలకు అందుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై కార్యక్రమాలు నిర్వహించ నున్నారు. ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా యంత్రాంగం కోరింది. జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేసారు.

ఉత్తమ ప్రిన్సిపాల్ కు ఘన సన్మానం.



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: టీచర్స్ డే సందర్భంగా ముఖ్యమంత్రిచే రాష్ట్ర ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు పొందిన మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మోతే శివరామకృష్ణను జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి కార్యాలయంలో బుధవారం ఘనంగా సన్మానించారు.. జగిత్యాల జిల్లా ప్రిన్సిపాల్ అసోసియేషన్, జగిత్యాల జిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్య అధికారి, ప్రిన్సిపాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వై రమేష్ బాబు, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం అధ్యక్షుడు కొంక వేణు లు ప్రిన్సిపాల్ మోతే శివరామకృష్ణను శాలువా , పుష్పగుచ్ఛం తో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ఎస్ కె ఎన్ ఆర్ జగిత్యాల, ఇబ్రహీంపట్నం, బీర్పూర్, గొల్లపల్లి జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు దాసరి నాగభూషణం, ఆసం సంజీవ్, రామకృష్ణ , మల్లయ్య, లెక్చరర్ లు శ్రీధర్, తిరుపతి, రమేష్ , సంపత్ తదితరులు పాల్గొన్నారు.

చల్ గల్‌లో పోషణ మాసోత్సవం



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ చల్ గల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జున్ను రాజేందర్ సమక్షంలో జాతీయ పోషణ మాసోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడీపీఓ జయప్రద,ఏసీడీపీఓ రాజశ్రీ హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ,మహిళలు పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనతను నివారించడానికే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. స్థానికంగా దొరికే ఆకుకూరలు,పండ్లు, మొలకెత్తిన గింజలను ఆహారంగా తీసుకోవాలని సూచించారు.అనంతరం పంచాయతీ పాలకవర్గం సహకారంతో తొమ్మిది మంది గర్భిణులకు సీమంతాల వేడుకను నిర్వహించి చీరలు,పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జున్ను రాజేందర్,ఉప సర్పంచ్ రుమాన్, మెడికల్ ఆఫీసర్ షామిని,సూపర్వైజర్ లావణ్య, వార్డు మెంబర్లు,అంగన్వాడీ టీచర్లు సమ్మక్క, హలీదా బేగం,లక్ష్మి,జయశీల,ఉమా రాణి, ఏఎన్ఎం,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రసాయనాలకు స్వస్తి.. ప్రకృతి సాగుకు నాంది..



కొడిమ్యాల, ప్రభాతవార్త: కొడిమ్యాల మండలంలోని శ్రీరాముల పల్లి గ్రామంలో నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ లో భాగంగా రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లడం ద్వారా భూసారం మెరుగుపడటంతో పాటు నాణ్యమైన ఆహార ఉత్పత్తులను సాధించవచ్చన్నారు. ప్రకృతి ఆధారిత సాగు విధానాలను రైతులు అలవర్చుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి ద్రవ, ఘన జీవామృతం తయారీ విధానాలను రైతులకు వివరించారు. జీవామృతం వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ, పంటలకు ప్రకృతి ఆధారిత పోషకాలను అందించే విధానాలపై అవగాహన కల్పించారు. సర్టిఫికేషన్ అధికారి జె. శ్రీకాంత్ ప్రకృతి పద్ధతుల్లో సాగు చేసిన పంటలకు ధ్రువీకరణ (సర్టిఫికేషన్) ఎలా పొందాలి, ధ్రువీకరించిన నాణ్యమైన ఉత్పత్తులను మార్కెట్లో ఎలా విక్రయించాలి అనే అంశాలపై రైతులకు వివరించారు. అనంతరం రైతు గోగూరి గోపాల్ రెడ్డి తన పొలంలో స్వయంగా జీవామృతం తయారు చేసి, దాని తయారీ విధానాన్ని తోటి రైతులకు ప్రదర్శన ద్వారా వివరించారు. అనంతరం ప్రకృతి పద్ధతుల్లో సాగు చేస్తున్న వరి, డ్రాగన్ ఫ్రూట్, కంది పంటలను అధికారులు, రైతులు క్షేతస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోరండ్ల స్వప్న, ఉపసర్పంచ్ నర్సయ్య, ఏఈఓ రాజేష్, పాల్గొన్నారు.

పోరాటాల ఫలితంగానే వృద్ధుల సంరక్షణ చట్టంలో సవరణలు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ పోరాటాల ఫలితం గానే కేంద్ర ప్రభుత్వం వృద్ధుల సంరక్షణ చట్టంలో సవరణలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు అసోసియే షన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా సీనియర్ సిటిజెన్స్ కౌన్సిలింగ్ కేంద్రంలో "కేంద్రం వృద్ధుల సంరక్షణ పాలసీ సంక్షేమ చట్టానికి సవరణ " అనే అంశం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమ చట్టానికి కేంద్రం సవరణలు చేయాలని ప్రధాన మంత్రి కి లక్షలాది పోస్ట్ కార్డులు పంపి ఉద్యమ కార్యాచరణ చేపట్టామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి, మాజీ మున్సిపల్ చైర్మన్ జీ ఆర్ దేశాయ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాతం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు ఎం. డి. యాకూబ్, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జెల బుచ్చిరెడ్డి,ధర్మపురి అధ్యక్షులు కండ్ల గంగాదర్, కార్యదర్శి సొదరి దుబ్బేశం, మహిళా కార్యదర్శి కరుణ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త





పిల్లల ఎదుగుదలకు బాలామృతం ఎంతో మేలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ కల్లెడ 3 సెక్టార్ అంగన్‌వాడీ సెంటర్‌లో సూపర్‌వైజర్ శ్రీలత్మ ఆధ్వర్యంలో పోష ణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీ మాట్లాడుతూ 6 నెలల నుండి 3 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు బాలా మృతాన్ని ఏ విధంగా అందించాలో తల్లులకు వివరించారు.పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని, ప్రతిరోజూ క్రమం తప్పకుండా బాలామృతం తినిపించడం ద్వారా పోష కాహార లోపాన్ని నివారించవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో అంగన్‌వాడీ టీచర్ ఎ.కళావతితో పాటు స్థానిక తల్లులు,చిన్న పిల్లలు, గర్భిణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



క్రీడా ఉత్సాహంలో బీర్ పూర్ ...

బీర్ పూర్ ప్రభాత వార్త : జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని పీఎం శ్రీ జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఆవరణలో మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీలు నేడు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమ య్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ క్రీడా సంబరాలను బీర్పూర్ గ్రామ సర్పంచ్ హరీష్, ఎస్జీఎఫ్ మండల చైర్‌పర్సన్ మరియు మండల విద్యాధికారి శ్రీ సిరుప నాగభూషణం, అలాగే బీర్పూర్ పోలీస్ అధికారి అశోక్ లు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగభూషణం, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, సత్యరాజ్, మరియు సర్పంచ్ హరీష్, హెడ్ కానిస్టేబుల్ అశోక్, ఎస్జీఎఫ్ కన్వీనర్ మంజుల ధరణి, తుంగూరు జెడ్ పి హెచ్ ఎస్ పి డి లక్ష్మీణ్, వివిధ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు వివేకానంద స్కూల్ ప్రాను పద్యాలు చంద్ర ప్రకాష్, సూర్య పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్, అక్షర హై స్కూల్ కరస్పాండెంట్ మారుతి, శ్రీరామ హై స్కూల్ నరేందర్ మరియు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పిఇటిలు, పిడిలు, సిఆర్పిలు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

బీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని చర్లపల్లి గ్రామంలో స్థానిక అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో "పోషణ్ మాస్ం వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్. సువర్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమాజంలో చిన్నారులు, గర్భిణులు మరియు బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, పిల్లలకు ఇంట్లోనే తయారుచేసిన పౌష్టికాహారాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం. తిరుపతి, అంగన్వాడీ టీచర్లు జమున, యమున, తల్లులు, కిశోర బాలికలు మరియు చిన్నారులు పాల్గొన్నారు.



కరెంటు సక్రమంగా సరఫరా చేయాలి

బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి



చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మండలంలో ప్రభుత్వ అసమర్థతతో కరెంట్ సరఫరా అస్తవ్యస్తంగా మారిందని కరెంట్ కోతలకు స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం భాధ్యత వహించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బుధవారం చొప్పదండి లోని ఒక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరెంటు కోతలు మండలం లోని అన్ని సబ్ స్టేషన్ల పరిధిలో నిత్యకృత్యంగా మారాయని, రైతులు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకునే నాధుడు లేడని నియోజకవర్గ కేంద్రంలోనీ సబ్ స్టేషన్ లో సబ్ ఇంజనీర్ పోస్ట్ ఖాళీగా ఉందని ఆరుగురు లైన్మెన్ లకు గాను ముగ్గురు లైన్మెన్లు మాత్రమే ఉండడంతో చొప్పదండి సెక్షన్ పరిధిలో విద్యుత్తు సరఫరా అస్తవ్యస్తంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పని తీరు వలన కాలేశ్వరం నీళ్లు కాలువల్లో రాకపోవడంతో రైతులు నీటికి ఇబ్బంది పడుతున్నారని, కనీసం బావులలో ఉన్న నీటితో పంటలు కాపాడుకుందాం అంటే కరెంటు కోతలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, బ్రేక్ డౌన్ వస్తె బాగుచేసే సిబ్బంది లేరని, అనేకచోట్ల ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీ పెంచాలని పవర్ సమస్యలు పరిష్కరించకపోతే రాబోవు ఎన్నికల్లో రైతులు అధికార పార్టీ , పవర్ కట్ చేస్తారని ఫ్యూజులు తొలగిస్తారని తక్షణం విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు గుమ్లాపూర్ మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, భూపాలపట్నం మాజీ ఉపసర్పంచ్ బైరాగోని కిట్టు గౌడ్ , గుమ్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ విలాసాగరం అంజయ్య, మండల ప్రధాన కార్యదర్శిలు కొమ్ము రమేష్ ,ఎడ్ల సురేష్, గన్ను నరసింహారెడ్డి, కాయిత సాయి కృష్ణ, ఐద మారుతి ,యువ మోర్చ మండల అధ్యక్షులు పెద్ది వీరేశం, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మడిపల్లి రాజు, ముద్దం చందు, గొల్లపల్లి ముని, మ్యాకల రాములు తదితరులు పాల్గొన్నారు.

టీవీ, విద్యార్థులకు బ్యాగుల వితరణ



తిమ్మాపూర్, ప్రభాత వార్త : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల ప్రోత్సాహానికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని మండల విద్యాధికారి వి. శ్రీనివాస్ అన్నారు. తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి ప్రాథమిక పాఠశాలకు రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఎన్పీడీసీఎల్ ఎన్వీ వేణుగోపాలాచారి రూ.50 వేల విలువైన టీవీతో పాటు విద్యార్థులందరికీ బ్యాగులు, మూడు కార్పెట్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా మంగళ వారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల విద్యాధికారి వి. శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలకు, వాటిలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు తమ వంతు సహకారం అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతగా పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావడం ద్వారా విద్యార్థుల్లో మరింత ఉత్సాహం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బూడిద కిషోర్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఎన్. ప్రకాశ్, స్కూల్ చైర్పర్సన్ శ్రీమతి జ్యోతి, పాఠశాల హెచ్ఎం పి. మంజుల, ఉపా ధ్యాయులు శ్రీమతి హఫీజా, వకుళాదేవి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విగ్నేశ్వర యూత్ క్లబ్ నియామకం...



మానకొండూర్, ప్రభాతవార్త: మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ విగ్నేశ్వర యూత్ క్లబ్ అధ్యక్షుడిగా రాపాక జగన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. బుధవారం మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో విగ్నేశ్వర యూత్ క్లబ్ నియామకం జరిగింది. యూత్ క్లబ్ ఉపాధ్యక్షులు రాపాక స్వామి,రాపాక రాజేందర్,రాపాక సాత్విక్,రాపాక ఆదిత్య, ప్రధాన కార్యదర్శిగా పారునంది అరవింద్, రాపాక హరీష్, సంయుక్త కార్యదర్శి రాపాక మహేందర్,రాపాక సుభాష్,రాపాక ప్రతాప్,కోశాధికారి రాపాక సంజయ్, రంగస్వామి, క్యాషియర్ రాపాక అరుణ్, మేనేజ్మెంట్ డైరెక్టర్స్ జంగం అంజయ్య,(మధునయ్య),పులిపాక నరేష్, రాపాక మధుకర్, యూత్ కో ఆర్డినేటర్ జంగం అంజయ్య,(మల్లయ్య),రాపాక సంజయ్ (రమణయ్య), సోషల్ మీడియా కన్వినర్ రాపాక ప్రసాద్, పారునంది అరవింద్, రాపాక అరుణ్ ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు తమ వంతుగా సేవ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

14 మంది డీజే ఆపరేటర్ల బైండోవర్

చిగురుమామిడి, ప్రభాత వార్త : చిగురుమామిడి మండలం లో వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించేందుకు జిల్లా ఉన్నత పోలీస్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు ముందస్తు చర్యలు చేపట్టడం జరిగినట్లు బుధవారం విలేకరుల సమావేశం లో ఎస్సై బి జగదీశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డీజే సౌండ్ సిస్టమ్స్ నిర్వహించే 14 మంది డీజే ఆపరేటర్లను గుర్తించి, సంబంధిత తహసీల్దార్ ఎదుట ముందస్తు బైండోవర్ చేయడం జరిగిందని వారు తెలిపారు.



వినాయక చవితి ఉత్సవాలు, ఊరేగింపుల సమయంలో డీజే సౌండ్ సిస్టమ్స్ వినియోగించరాదని వారికి స్పష్టంగా సూచించడంతో పాటు, పోలీసుల ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించడం జరిగింది. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరఫున అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపడుతున్నామని చిగురుమామిడి పోలీసు శాఖ తెలియపరుస్తుంది.

ఉత్తమ ఇంజనీర్లకు ఘన సన్మానం

తిమ్మాపూర్, ప్రభాత వార్త : కరీంనగర్, సెప్టెంబర్ 16: దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమని, ఇంజనీరింగ్ రంగంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని టీ ఎన్ జీ ఓ రాష్ట్ర అధ్యక్షులు సంగేం లక్ష్మణ్ రావు, క్వాలిటీ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, టీఎన్జీవోస్ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం కరీంనగర్ ఎల్ఎండీ కాలనీలోని క్వాలిటీ కంట్రోల్ డివిజన్ కార్యాలయంలో టీఎన్జీవోస్, టీ ఎన్ జీ ఓ సంఘాల ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన ఉత్తమ ఇంజనీర్ అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రమశిక్షణ, అంకితభావం, దూరదృష్టి, సాంకేతిక నైపుణ్యంతో దేశ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన సేవలు, ఆలోచనా విధానం నేటి తరానికి, ముఖ్యంగా ఇంజనీర్లకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు మరింత అంకితభావంతో పనిచేయాలని వారు సూచించారు. అనంతరం ఉత్తమ ఇంజనీర్ అవార్డు గ్రహీతలను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో మేమెంటో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీర్ అహ్మద్ ఖాన్ – ఏఈఈ, డివిజన్ నం. 5, ఎల్ఎండీ కరుణాకర్ – ఏఈఈ, చీఫ్ ఇంజనీర్ కార్యాలయం ప్రీతి పాండే – ఏఈఈ, కరీంనగర్ సర్కిల్ కార్యాలయం ఈ. రాజ్‌కుమార్ – ఏఈఈ, డివిజన్ నం. 1 జూలూరి సంతోష్ – డీఈఈ ఉద్యోగ సంఘాల నాయకులు గంగారపు రమేష్ గౌడ్ ప్రసాద్ రెడ్డి మామిడి రమేష్ సర్దార్ హర్మీందర్ సింగ్ రాజేష్ భరద్వాజ్ కోట రామస్వామి అజ్గర్ అలి చైతన్య రెడ్డి వెంకటరమణ రాజయ్య సంఘాల నాయకులు, క్వాలిటీ కంట్రోల్ విభాగం ఇంజనీర్లు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

మానకొండూర్, ప్రభాతవార్త : మండలంలోని లక్ష్మీపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రేషన్ షాపుల ద్వారా పేద ప్రజలకు సన్న బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా మంజూరు చేసిన దాఖలాలు లేవని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ, ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రాపాక ప్రవీణ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి చవన్ లాల్, జిపిఓ స్వాతి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త





ఓజోన్ పొర పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలి

చొప్పదండి,ప్రభాతవార్త:

ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్, లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆధ్వర్యంలో బుధవారం వ్యాసరచన పోటీలు, బహుమతి ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ (బాలుర)లో ఓజోన్ పొర పరిరక్షణలో మన బాధ్యత అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఓజోన్ పొర ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ తదితర అంశాలపై తమ ఆలోచనలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్, అధ్యక్షులు మ్యాడమ్ శివకాంత్ పటేల్, లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అధ్యక్షుడు వల్లాల జగన్, డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ వల్లాల క్రిష్ణహరి, డిస్టిక్ క్యాబినెట్ ట్రెజరర్ కొల్లూరు ఆనందం, డిస్టిక్ మెంటర్ సింగమరాజు, ప్రోగ్రామ్స్ చైర్మన్ లంబు సుధాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య మెతుకు కృష్ణ, చైతన్య, దూస రాము అయిత సూరజ్, లయన్ ప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జలీల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కీ చైన్లను ఆవిష్కరించిన మంత్రి బండి



మల్యాల, ప్రభాతవార్త: ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బిజెపి కార్యకర్తల కోసం ప్రత్యేకించి రూపొందించిన కీ చైన్స్ ను బుధవారం కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మల్యాల మండల బిజెపి శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు, ప్రధాని మోడీ గుజరాత్ సీఎం గా 13 ఏళ్ల ,భారత ప్రధాన మంత్రి గా 12 ఏళ్ల పూర్తి చేసుకుని 25 సంవత్సరాల పాలనను దిగ్విజయవంతం చేసుకున్న సందర్భంలో మల్యాల మండల బిజెపి కార్యకర్తల కోసం ప్రత్యేకించి రూపొందించిన ఈ కిచెన్లను కేంద్ర మంత్రి ఆవిష్కరించారు, కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు సాయిని మల్లేశం, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సంఘం నరేష్, మండల బిజెపి అధ్యక్షులు మల్లేశం మద్దుట్ల సర్పంచ్ సంకుర్తి తిరుపతి, బలవంతపూర్ మాజీ ఎంపిటిసి సంగని రవి, బీజేవైఎం మండల అధ్యక్షులు పోనగంటి గౌతం, మాజీ ఉపసర్పంచ్ నుల్లోండ సురేష్, బొబ్బిలి వెంకటస్వామి పాల్గొన్నారు,

33జీవో ప్రకారం పేదలకే ఇళ్ళు ఇవ్వాలి



తిమ్మాపూర్, ప్రభాత వార్త : 33 జీవో ప్రకారం అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని రేణికుంట సర్పంచ్ ఎలుక ఆంజనేయులు డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో హౌసింగ్ ఎం డి వి. వి. గౌతమ్ ను కలిసి వినతి పత్రం అంద జేశారు. జీవో ప్రకారం సర్పంచ్ చైర్మన్ గా ఉంది లబ్ధిదారులను ఎంపిక చేయాలని, అనధికారుల జోక్యం, డబ్బుల వసూళ్ళను అరికట్టాలని కోరారు. ఎం డి సా నుకూలంగా స్పందించారని తెలిపారు.

సింగాపూర్ నేత అంటేనే.. రాజకీయాలకు దిక్సూచి.. ప్రణవ్

ఘనంగా ఓడితల రాజేశ్వర్‌రావు జయంతి వేడుకలు..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: భారతదేశ నలుమూలాల ఆనాడు సింగాపూర్ రాజేశ్వర్‌రావు అంటేనే దేశ, రాష్ట్ర రాజకీయాలకు ఒక దిక్సూచిగా.. అణగారిన ప్రజల అభ్యున్నతి కోసం ఆహర్నిశలు పరితపించే నేతగా ఆయనకు ఉన్న పేరు నాటి నుండి నేటి వరకు చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఈ దివంగత మాజీ రాజ్యసభ సభ్యుడు ఓడితల (సింగాపూర్) రాజేశ్వర్‌రావు జయంతి వేడుకలను బుధవారం హుజూరాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ కూడలిలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఆశేశంగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు. మొదట రాజేశ్వర్‌రావు విగ్రహాన్ని పూలమాలలతో, పూలవనంగా తీర్చిదిద్ది మొదట ప్రణవ్‌బాబు చేతుల మీదుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నియోజకవర్గంలోని హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల నుండి అశేశంగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేశ్వర్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఓడితల ప్రణవ్ మాట్లాడుతూ దివంగత హుజూరాబాద్ తెలుగు బిడ్డ సింగాపూర్ రాజేశ్వర్‌రావు ఆ రోజుల్లో దేశ నలుమూలాల అందరికి సుపరిచితులని, నాటి దివంగత మాజీ ప్రధాని పివి నర్సింహారావుకు అత్యంత సన్నిహితుడు, కుటుంబ సభ్యుడు కావడంతో అన్ని రాజకీయ పార్టీల నేతలతో ఆయనకు సంబంధాలు ఉండేవని ప్రణవ్ బాబు గుర్తు చేసుకున్నారు. సింగాపూర్ రాజేశ్వర్‌రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం అందులో ముఖ్యంగా కరీంనగర్, వరంగల్ జిల్లాల



ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే వారని ఆయన అన్నారు. గ్రామాలలో ఎప్పుడైన రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు అభివృద్ధి పనులు జరగాలని ఆయన కోరుకునేవారని ప్రణవ్ గుర్తుచేసారు. ఒక దశలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు వచ్చినప్పటికి ఆయన అందిపుచ్చుకోవాలని, పదవులే ముఖ్యంకాదని, ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకోవడమే తన జీవిత ధ్యేయమని అనేవారని ప్రణవ్ బాబు అన్నారు. కలుషితంలేని రాజకీయాలకు ప్రజాసంక్షేమం కోరే రాజకీయాలకు ఆయన దిక్సూచిగా నిలిచేవారని ప్రణవ్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నేరేళ్ల మహేందర్ గౌడ్, హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, కె సుగుణాకర్ రెడ్డి, కమలాపూర్ మార్కెట్ చైర్‌పర్సన్ తౌటం ఝాన్సీ రవీందర్, హుజూరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పుల్ల రాధ, జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట స్వప్న, కాంగ్రెస్ నాయకులు పులవేని పోచమల్లు, పిడుగు భాగ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్నూరి విజయ్‌కుమార్, శ్రీనివాస్, యగ్గని శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డిలతో పాటు వందలాది మంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లపల్లెలో ఉచిత వైద్య శిబిరం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త: జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వర్లపల్లె గ్రామంలో బుధవారం జమ్మికుంట ఆదిత్య.అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల శ్రీనివాస్ (జనరల్ మెడిసిన్), డాక్టర్ మహిపాల్ (జనరల్ సర్జన్), డాక్టర్ భరత్ (న్యూరాలజిస్ట్), డాక్టర్ గ్రీష్మ (గైనకాలజిస్ట్) పాల్గొని గ్రామస్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగులకు ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించడంతో పాటు, వైద్యుల సూచన మేరకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. వైద్య శిబిరానికి అవకాశం కల్పించి సహకరించిన గ్రామ సర్పంచ్ పోల్సాని వినోదనారాయణరావు, ఉప సర్పంచ్ రేబెల్లి వెంకటేష్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలకు హాస్పిటల్ యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



పొన్నం సత్తన్న యాదిలో..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ 16వ వర్ధంతి కార్యక్రమానికి కరీంనగర్ లోయర్ మానేర్ డ్యాం కింద ఉన్న సత్తయ్య ఘాట్‌కు వెళ్లి హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ బాబు, హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సహాసిని, ఇల్లందకుంట దేవాలయ చైర్మన్ ఇంగిలే రామారావు, నాయకులు దేశిని కోటి, సుంకరి రమేష్‌లతో పాటు సుమారు రెండు వందల మందికి పైగా కాంగ్రెస్ పార్టీ నేతలు 16వర్ధంతి వేడుకల్లో పాల్గొని దివంగత సత్తయ్య గౌడ్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, బాబు, యండి సలీం పాషా, యగ్గని శ్రీనివాస్, ఎగిత అశోక్, జిల్లల తిరుపతిరెడ్డి, పుల్ల రాధలతో పాటు పలువురు మహిళా కాంగ్రెస్ నేతలు వర్ధంతి వేడుకల్లో హాజరైయ్యారు.



క్రమశిక్షణ విద్యార్థి ఎదుగుదలకు ప్రామాణికం



జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: ఒక విద్యార్థి ఎదుగుదలకు విద్యార్థి యొక్క క్రమశిక్షణ ప్రామాణికమని హైదరాబాద్ రామకృష్ణ మఠము సెంటర్ ఫర్ ఎక్స లెన్స్ డైరెక్టర్ స్వామి బోధ మయానంద అన్నారు. హుజూరాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో పర్సనాలిటీ డెవలప్ మెంట్ అండ్ లైఫ్ స్కిల్స్ అనే అంశంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపల్ డాక్టర్ కే. శంకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సదస్సులో స్వామి బోధ మయానంద మాట్లాడుతూ.... విద్యార్థికి మానవీయ విలువలతో కూడిన విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు ఉపదేశించారు. విద్యార్థి యొక్క అంకిత భావము, నిబద్ధత విద్యార్థి యొక్క లక్ష్యాలను చేరుకొనుటకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సాంప్రదాయ విద్య లేకుండా కూడా సామాన్య మానవులు గొప్ప గొప్ప ఆవిష్కరణలు చేశారన్నారు. విద్యార్థులు సమాజానికి సేవ చేసేందుకు ముందుకు రావాలని ఉపదేశించారు. విద్యార్థులు విద్యతినే పరిపూర్ణ పౌరులుగా ఎదగాలన్నారు. కళాశాల సెక్రటరీ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు ఉత్తమ విద్యార్థులుగా ఎదగా లని ధైర్యంతో ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు మంచి బోధనలను వినాలన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ మేజర్ రవీంద్రబాబు, కళాశాల రిజిస్టర్ డాక్టర్ వి. రాజేశ్వర రావు, రామకృష్ణ మఠం కరీంనగర్ జిల్లా యువజన సమన్వయకర్త విజయ్ కుమార్, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాజీ రాజ్యసభ సభ్యుడు

వి. రాజేశ్వర రావు జయంతి వేడుకలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: మాజీ రాజ్యసభ సభ్యుడు కమల ఇన్నిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ సింగాపూర్ కళాశాల వ్యవస్థాపక చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు వి. రాజేశ్వర రావు సేవలు చిరాస్మరణీయమని, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలనే గొప్ప ఉద్దేశ్యంతో గ్రామీణ ప్రాంతంలో మన కళాశాల స్థాపించారని కమల ఇన్నిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ సింగాపూర్ ప్రిన్సిపల్, డాక్టర్ కే. శంకర్ అన్నారు. బుధవారం కమల ఇన్నిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ సింగాపూర్ వ్యవస్థాపక చైర్మన్ వొడితల రాజేశ్వరరావు జయంతి వేడుకలు జరిగాయి. కళాశాల సమావేశ మందిరంలో డాక్టర్ కే. శంకర్ రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఆఫీస్ సీనియర్ సూపరిండెంట్ పెంచాలా శ్రీనివాస్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల రిజిస్టార్ డాక్టర్ వి. రాజేశ్వర రావు, వివిధ విభాగాల అధిపతులు, జూనియర్ అసిస్టెంట్ వంశీ, లైబ్రేరియన్ ఈ. రామకృష్ణ రావు, రమణ రావు, రమేష్ సిబ్బంది శివారెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



మానవాళి మనగడకు మొక్కలే ఆధారం

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జాతీయ సేవా పథకము (ఎన్.ఎస్.ఎస్) కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్, లెక్చరర్స్, విద్యార్థిని విద్యార్థులతో కలిసి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవాళి మనగడకు మొక్కలే ఆధారం కాబట్టి అమ్మ జన్మనిస్తే.. చెట్టు పునర్జన్మనిస్తుందన్నారు. ప్రస్తుత వాతావరణ కాలుష్య పరిస్థితి దృశ్య ఈ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని, విద్యార్థులు మీ మీ నివాస ప్రాంతాలలో ఖాళీ ప్రదేశాలలో అందరూ మొక్కలు నాటడం ద్వారా మీ ఆరోగ్యంతో పాటు చుట్టుపక్కల వారి ఆరోగ్యాన్ని కూడా కాపాడిన వారు అవుతారన్నారు. అందరు మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించేలాగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రమేష్, అధ్యాపకులు ఓదెలు, కుమార్, గణేష్, రాజేందర్, రవీందర్ లతో పాటు ఎన్. ఎస్.ఎస్. విద్యార్థిని, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.



భూ హద్దుల ఏర్పాటుకే ...

భూ భారతి రీ సర్వే..... ఆర్డిఓ.

వీణవంక,ప్రభాతవార్త: గ్రామాల్లో భూ హద్దుల ఏర్పాటుకే భూ భారతి రీ సర్వే నిర్వహించబడు తుందని హుజురాబాద్ ఆర్డిఓ జలాకుమారీ అన్నారు. బుధవారం వీణవంక మండలములోని బ్రాహ్మణపల్లి గ్రామములో భూ భారతి. రీ సర్వే పై రైతులకు మండల తహసిల్దార్ ముద్దసాని రమేష్ అవగాహన సదస్సు ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచ్ మండల కుమాంస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సర్వే ద్వారా రైతులకు తమ కమతాల హద్దులు, నేటి పట్టా పుస్తకము లోని విస్తీర్ణముతో డిజిటల్ సర్వే తో కచ్చితమైన విస్తీర్ణం తెలిసిపోతుందన్నారు.మొదట గ్రామ భూహద్దులు తర్వాత ప్రభుత్వ భూముల,చెరువు శిఖాలు,బంచరామి భూముల హద్దులు నిర్ణయిస్తారని అనంతరం రైతుల కమతాల హద్దుల ఏర్పాటుతో పాటు విస్తీర్ణం కొలుస్తారని,దీనిని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఇంచార్జి ఎంపిడిఓ ప్రభాకర్,రెవెన్యూ పరిశీలకులు నర్సయ్య, సతీష్, ఉప సర్పంచ్ రవీందర్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా తిరంగా ర్యాలీ



హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏబివిపి ఆధ్వర్యంలో హుజూరాబాద్ పట్టణంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు విద్యార్థులు జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ విమోచన దినోత్సవం గురించి వక్తలు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి నాయకులు పూసాల విష్ణు, రాష్ట్ర నాయకులు గోస్కుల అజయ్, కార్యదర్శి సాయి చరణ్, సంయుక్త కార్యదర్శిలు కుమారస్వామి, శివ, అజయ్, భార్గవ్, ఉపాధ్యక్షులు చరణ్ తేజ, రాకేష్, కృష్ణ, మనిప్రీతం తదితరులు పాల్గొన్నారు.



ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐ పార్టీది.

జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం.

ఓదెల,ప్రభాతవార్త: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఓదెల మండల కేంద్రంలో సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌతమ్ గోవర్ధన్ హాజరయ్యారు. మండల కార్యదర్శి కోడం స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ జెండాను ఎగరవేసి అనంతరం సీపీఐలో గత కొన్నేళ్లుగా పనిచేసిన మాజీ కామ్రేడ్స్, పాత్రికేయులు, హమాలీ కార్మికులను దోరిశెట్టి శంకరయ్య రామినేని రామయ్య మంద శంకరయ్య నాగపురి శంకరమ్మ పల్లె గట్టయ్య చెరుకు శంకరయ్య ఫణి సుదర్శన్ సర్పాల ప్రశాంత్ అలాగే జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందమును రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌతమ్ గోవర్ధన్ శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తాండ్ర సదానందం మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిజాం పాలన, జమిందార్లు, జాగీర్దారులు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా సాగిన ప్రజా పోరాటమన్నారు. సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లో జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌతమ్ గోవర్ధన్, మండల కార్యదర్శి కోడం స్వామి, మండల సహాయ కార్యదర్శి ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల కార్యదర్శులు సూత్రాల స్వామి పల్లె గట్టయ్య సమ్మెట నరేందర్ తుమ్మల సదయ్య తోపాటు హమాలీ కార్మికు లు సోమిశెట్టి లింగయ్య గరిగంటి శంకరయ్య బొల్లం శంకర్ అప్పని వీరస్వామి హలీమా పార్టీ నాయకులు అమాలి కార్మికులు పాల్గొన్నారు

వైకుంఠధామానికి నూతన విద్యుత్ పోల్స్



జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్,పాలకవర్గం ఆధ్వర్యంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే చింత కుంట విజయరమణా రావు ఆదే శాలతో అబ్బాపూర్ గ్రామంలోని వైకుంఠధామానికి 12 విద్యుత్ పోల్స్ తో లైన్ వేయుటకు మంజూరు చేశారు.ఈ మేరకు బుధవారం రోజున నూతన విద్యుత్ పోల్స్ గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ అమిరాజి మమత రాజకూమర్, వార్డు సభ్యులు మారం లావణ్య నాగరాజు,విప్ప అరుణ్ కుమార్, టెక్కం అరుణా రమేష్,నిట్టు అంజయ్య, శెరి నరసింగం, నాయకులు పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, గన్ను రాజిరెడ్డి, అడిచెర్ల రాజేష్, గోస్కుల రాజేంద్రప్రసాద్, బోంగాని తిరుపతి, కత్తెర్ల కొమరయ్య,నవల మల్లారెడ్డి, ఎల్లం సంపత్ కుమార్, జేఎల్ఎం రాజేష్,విజయ్, పంచాయతీ కార్యదర్శి ఎం డి. మెహ్మిన్, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పిల్లల కోసం 18న అవగాహన శిబిరం



ఓదెల,ప్రభాతవార్త: 18 సంవత్స రాల లోపు వయసు కలిగిన ప్రత్యేక అవసరాల పిల్లలు, వారి తల్లిదండ్రుల కోసం ఈ నెల 18న పెద్దపల్లిలోని అమర్‌చంద్ కళ్యాణ మండపంలో అవగాహన శిబిరం నిర్వహించనున్నట్లు ఎంఈఓ వై రమేష్ తెలిపారు. హాజరయ్యే వారు ఆధార్, యుడిఐడి ఆప్లికేషన్ ఫారం, కుల, ఆదాయ ధ్రువపత్రాలు, రేషన్ కార్డు, రెండు ఫొటోలు, హెచ్ ఐబిఈఆర్ఏ టెస్ట్ రిపోర్ట్ వెంట తీసుకురావాలని సూచించారు.



పశువుల షెడ్ల నిర్మాణ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: పశువుల షెడ్ల నిర్మాణ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ మాదరవేణి మల్లేష్, ఉప సర్పంచ్ గాజుల ప్రవీణ్ తెలిపారు. పెద్దపల్లి మండలంలోని కాపులపల్లి గ్రామపంచాయతీలో వీబీజీ రామ్ జీ పథకం కింద పశువుల షెడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బుధవారం చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు లబ్ధిదారులు పిట్టల లక్ష్మి, బోడ పెంటయ్యలకు పశువుల షెడ్ల నిర్మాణానికి సంబంధించిన చెక్కులను అందించారు. పశుపోషణను ప్రోత్సహించడంతో పాటు గ్రామీణ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఇటువంటి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్యమే మహిళలకు అసలైన ఆస్తి!..

సుల్తానాబాద్, ప్రభాతవార్త: మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని నేషనల్ హెల్త్ మిషన్ నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ సుబ్రహ్మణ్యం ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ హెల్త్ డిపార్ట్‌మెంట్ జిల్లా ఇన్‌చార్జి అనూష సూచించారు. సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళల ఆరోగ్యం కుటుంబ ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన సమయం లో వైద్యులను సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ , వైస్ ప్రిన్సిపాల్ సునీత, పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు అందించడమే లక్ష్యం



ఎన్టీపీసీ ,ప్రభాతవార్త: నగరంలోని ప్రతి వీధిలోని చివరి ఇంటి వరకు పైప్‌లైన్ ద్వారా రక్షిత మంచినీటిని అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. యుఐడీఎఫ్ ప్రాజెక్టులో భాగంగా 2వ డివిజన్‌లో చేపట్టిన నీటి సరఫరా పైప్‌లైన్ నిర్మాణ పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. 2వ డివిజన్‌లో మంచినీటి పైప్‌లైన్ పనులతో పాటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధి దీపాల ఏర్పాటు పనులు కూడా ప్రారంభమైనట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా మెరుగుపరుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వెంగళ బాపు, కార్పొరేటర్ బాలసాని తిరుపతి, నాయకులు భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులతో పంపిణీలో మరింత పారదర్శకత

పెద్దపల్లి రూరల్, ప్రభాత వార్త: స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు సరుకుల పంపిణీలో మరింత పారదర్శ కత కలుగుతుందని కొత్తపల్లి సర్పంచ్ పేర్క రిబ్కా సంతోష్ తెలిపారు. బుధవా రం పెద్దపల్లి మండ లంలోని కొత్తపల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్య క్రమం ఘనంగా నిర్వ హించారు. గ్రామ సర్పంచ్ పేర్క రిబ్కా సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు అర్హులైన కుటుంబాలకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ రవీందర్, జీపీవో శ్యామ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు పేర్క రాజేందర్, అజయ్, మెట్టు రాజేందర్, సతీష్, స్వరూప, లక్ష్మీ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త



ప్రగతి పథంలో పెద్దపల్లి పరుగులు

చైర్మన్ నూగిల్ల మల్లయ్య డ్రైనేజీ పనులు ప్రారంభించిన చైర్మన్

పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు నాయకత్వంలో ప్రగతి పథంలో పెద్దపల్లి నియోజక వర్గం పరుగులు పెడుతుందని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అన్నారు. పెద్దపల్లి జెండా చౌరస్తా నుండి పెద్ద మజీద్ వరకు మెయిన్ రోడ్డు వెడెల్పు పనుల్లో భాగంలో బుధవారం డ్రైనేజ్ నిర్మాణ పనులను పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మంథని నర్సింగ్, దొడ్డుపల్లి జగదీష్, పాగల శ్రీకాంత్, తిరి శ్రీలత రాజేందర్, గుజ్జుల కుమార్, కొలిపాక సంపత్, మున్సిపల్ ఏఈ రాజుకుమార్, నాయకులు దేవనంది దేవరాజ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పేరుతో భవిష్యత్తు తరాల హక్కులను కాలరాస్తున్నారు

టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ బి. సంజయ్ కుమార్

పెద్దపల్లి, ప్రభాతవార్త: తెలంగాణలో భూముల విక్రయాల పేరుతో భవిష్యత్తు తరాల హక్కులను కాలరాస్తున్నారని టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ బి. సంజయ్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న భూ వ్యతిరేక విధానాలపై తెలుగుదేశం పార్టీ గళం విప్పినట్లు తెలిపారు. పార్టీ పిలుపు మేరకు 22ఏ హక్కు చట్టంపై ఆయన నేతృత్వంలో జిల్లా కలెక్టరేట్‌లో అధికారులకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి సత్యనారాయణ, కోటగిరి



పాపయ్య, అక్కపాక తిరుపతి, అందే భాస్కర్ చారి, ఎండ్ వాజీద్, పెరక శ్రీనివాస్, సంఘపు రాజు, కోళ్ల కిషన్, చందర్, ఓదెలు, కీర్తి సత్తయ్య, దేవనపెల్లి లక్ష్మణ్, చిటికెల రాజలింగు తదితరులున్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీలకు వెలుతురు నిహారి



పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థిని వెలుతురు నిహారిక జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికైంది. హైదరాబాద్‌లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో తెలంగాణ బి.ఎస్.ఆర్. కరాటే అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ కరాటే ఛాంపియన్‌షిప్ 2026 పోటీలలో పెద్దపల్లి జిల్లా గాయత్రి జూనియర్ కళాశాల ఏసీఈ గ్రూప్ విద్యార్థిని వెలుతురు నిహారిక ప్రతిభ చాటుకుంది. రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో పట్టుదలగా పోరాడి గోల్డ్ మెడల్ కైవసం చేసుకుంది. ఈ విజయంతో అక్టోబర్‌లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఆమె నేరుగా ఎంపికైంది. క్రీడల్లోనూ రాణిస్తున్న విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, మేనేజ్‌మెంట్ ప్రత్యేకంగా అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని కోరారు. జాతీయ స్థాయిలోనూ విజయం సాధించి సంస్థకు మరింత వన్నె తేవాలని శుభాకాంక్షలు. విద్యార్థినికి అవసరమైన అన్ని రకాల సహకారాలను అందిస్తామని తెలిపారు.

చొప్పదండి రెడ్డి యువజన సంఘం అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తా

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి రెడ్డి యువజన సంఘం నూతన అధ్యక్షుడు కొత్త గంగారెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు బుధవారం కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు సంఘం చేపట్టబోయే కార్యక్రమాలు, యువత అభివృద్ధి సంఘం బలోపేతానికి సంబంధించిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, చొప్పదండి రెడ్డి యువజన సంఘం అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని, సంఘం చేపట్టే మంచి కార్యక్రమాలకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. యువత సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి



సంఘం అధ్యక్షులు కొత్త గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి గుర్రం చంద్రశేఖర్ రెడ్డి, ట్రెజరర్ గుర్రం యశ్వంత్ రెడ్డి, చొప్పదండి బీజేపీ పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్,08 వార్డు కౌన్సిలర్ రాజన్నల రాజు,10 వార్డు కౌన్సిలర్ గుర్రం సుజిత్ రెడ్డి, నూతన కమిటీ సభ్యులు సోమ శ్యాంసుందర్ రెడ్డి, కళ్ళెం జైపాల్ రెడ్డి, కళ్ళెం మురళీకృష్ణారెడ్డి, నోముల రాంరెడ్డి, అన్నాడి రాకేష్ రెడ్డి, కళ్ళెం ప్రవీణ్ రెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, గుండ భూమి రెడ్డి, నోముల కౌశిక్ రెడ్డి, లోక వంశీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



108 అంబులెన్స్ లో

పండంటి బిడ్డకు జన్మనిచ్చిన తల్లి

మల్యాల ,ప్రభాతవార్త; పురిటి నొప్పులతో ఉన్న మహిళను మల్యాల 108 అంబులెన్స్ సిబ్బంది జగిత్యాల ప్రధాన ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గమధ్యలో ఆ మహిళ కు నొప్పులు పెరగడంతో అంబులెన్స్ లో పండంటి బిడ్డకు జన్మనిచ్చింది, వివరాలలోకి వెళితే, మంగళవారం అర్ధరాత్రి పెగడపల్లి మండలం నంచర్ల కు చెందిన సుంకరి స్వరూప అనే గర్భిణీ నొప్పులతో అవస్థపడగా 108 కాల్ చేయడంతో మల్యాల అంబులెన్స్ వెంటనే చేరుకొని ఆమెను జగిత్యాల ఆస్పత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలోని గుంజపడుగు సమీపంలో పురిటి నొప్పులు పెరగడంతో 108 సిబ్బంది ఆమెకు సహకరించగా, పండంటి బాబుకు జన్మనిచ్చింది, అంబులెన్స్ ఈఎంటి జ్యోతి, పైలట్ శ్రీనివాస్ సేవలందించారు,

హమారా ప్రసాద్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

చొప్పదండి,ప్రభాతవార్త:



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కల్పిత నాయకుడు అంటూ పుస్తకం రచించిన హమారా ప్రసాద్ పై ప్రభుత్వం వెంటనే తగు చట్టపరమైన చర్యలు చేపట్టి శిక్షించాలని బుధవారం చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి కి మండల మాల మహానాడు ఆధ్వర్యంలో పిర్యాదు చేశారు. రాజ్యంగా రచనసంఘం అధ్యక్షుడు డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ ను హమారా ప్రసాద్ అనే వ్యక్తి కల్పిత నాయకుడంట్ విషప్రచారం కు తెరతీస్తూ ప్రజల మధ్య విభేదాలకు కారణమైన అతని పై దేశద్రోహం కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలంటూ బుధవారం చొప్పదండి పోలీస్ స్టేషన్ లో ఎస్సై నరేష్ రెడ్డి కి మండల మాల మహానాడు సంఘం అధ్యక్షుడు పిట్ట మనోహర్ ఆధ్వ ర్యంలో పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక ఇంచార్జీ కునమల్ల చంద్రయ్య,పట్టణ అధ్యక్షుడు సంబోజి సునీల్,మండల నాయకులు అనంతుల శేఖర్,బోట్ల శ్రీకాంత్ నరసింహం, శేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా కుంకుమ పూజా....

రామడుగు, ప్రభాతవార్త :



మండలం లోని కోరటపల్లి గ్రామంలో వినాయక చవితి కుంకుమ పూజ కార్యక్రమం మాజీ ఎంపీపీ కలిగేటి కవిత లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజారి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలని, గ్రామ రైతుల పాడి పంట అభివృద్ధి చెందాలని ఆ విగ్నేశ్వరుణ్ణి కోరుకున్నారు.



సింగిల్ విండోలా బలోపేతానికి సహకరించాలి

మల్యాల, ప్రభాతవార్త: రైతులకు సహకార సంఘాల ద్వారా వ్యవసారంగాన్ని అభివృద్ధి పరిచేందుకు ప్రోత్సహించి అధిక రుణాలు మంజూరు చేసి సింగిల్ విండోలాఆర్థిక అభివృద్ధికి సహకరించవలసిందిగా మల్యాల మండలం నూక పల్లి, పోతారం సింగిల్ విండో చైర్మన్లు నేరెళ్ల సతీష్ రెడ్డి, కొల్లూరి గంగాధర్ లు కోరారు, బుధవారం ఈ మేరకు ,కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కార్యాలయంలో సీఈవో సత్యనారాయణ రావును మర్యాద పూర్వకంగా కలిసి బోకే అందించారు, సింగిల్ విండోల బలోపేతానికి ,రైతులకు వివిధ పంట రుణాలను సకాలంలో అందించాలన్నారు, అంతేకాకుండా,రైతులు, సహకార సంఘాల ఆర్థిక అభివృద్ధికి కేంద్ర బ్యాంకు నిధులను మంజూరు చేయాలని కోరారు,



చట్ట సవరణపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

మల్యాల ,ప్రభాతవార్త: గ్రామ పంచాయతీల నిధులు నేరుగా పంచాయతీకి చెందిన బ్యాంకు ఖాతా లో జమ చేసేందుకు వీలుగా, ప్రభుత్వం ప్రత్యేక బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి చట్ట సవరణ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం మల్యాల మండల కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు, ఈ సందర్భంగా అంగడి బజార్ వద్ద సీఎం రేవంత్, పంచాయతీరాజ్ మంత్రి సీతక్క, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలభిషేకాలను నిర్వహించారు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచులు ,కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు

ఆయుర్వేదిక్ హెల్త్ క్యాంప్ విజయవంతం....

రామడుగు, ప్రభాతవార్త :



రామడుగు గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రభుత్వ ఆయుర్వేదిక్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఆయుర్వేదిక్ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి మొకాళ్ళ నొప్పులు,కీళ్ళ నొప్పుల,నరాల బలహీనత ఏటువంటి వ్యాధి కి అయినా ఆయుర్వేదిక్ చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహమ్మద్ మొహీజ్, ఉప సర్పంచ్ పేందోట రాజు కార్యదర్శి శ్రీనివాస్ , పాలకవర్గం వార్డు సభ్యులు మామిడి దిలీప్ కుమార్, ఆరిఫ్,కర్నె శ్రీలత శ్రీనివాస్,సిరికొండ పల్లవి సాయితేజా, మ్యాదారం అర్చన అనిల్,రాగం స్వప్న రవి,కారుపాకల నరేష్,సామంతుల సుజాత తిరుపతి,చంద అనిల్,మామిడి శ్రవణ్,నీలం అరుణ లక్ష్మణ్,మామిడి కుమార్, సిరిగిరి వెంకటేశం గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు ,డాక్టర్ లు ఆయుర్వేదిక్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



ఘనంగా సీమంతాలు, అక్షరాభ్యాసాలు

మల్యాల, ప్రభాతవార్త: అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని మల్యాల మండలం ఓబులాపూర్ సర్పంచ్ గ్యాదం కుమార్ కోరారు, బుధవారం పోషణ మాసం సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యా సాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు, చిన్నారులు, గర్భిణీలకు ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సకాలంలో పొంది సంపూర్ణ ఆరోగ్యం సాధించాలన్నారు, కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లేశం గౌడ్, అంగన్వాడి టీచర్ దొనకంటి విజయలక్ష్మి, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ తోపాటు లబ్ధిదారులు పాల్గొన్నారు

యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్న విద్యుత్ అధికారులు

దగ్గరుండి మరమ్మతులు చేయించిన ఏ ఈ చంద్రయ్య



చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మండల పరిధిలోని ఉక్కాపూర్ గ్రామంలో 12వ వార్డులో ప్రమాదాన్ని తలపిస్తున్న విద్యుత్ తీగలు అనే శీర్షికను వార్త దినపత్రికను ప్రచురితమైన వార్త కు ముందే స్పందించిన చొప్పదండి ఎ ఇ చంద్రయ్య ప్రత్యేక చొరవ తీసుకొని యుద్ధ ప్రాతిపదికన దగ్గరుండి రిపేర్లు చేయించి పూర్తిస్థాయిలో విద్యుత్ తీగలను సరి చేయించి ప్రమాదాన్ని నివారించారు. చొప్పదండి పరిధిలో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ఇతర ప్రాంతం నుండి సిబ్బందిని తీసుకువచ్చి గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న విషయాన్ని గ్రామస్తులు సంబంధిత ఎ ఇ చంద్రయ్య దృష్టికి తీసుకు వెళ్ళగానే నిమిషం ఆలస్యం చేయకుండా సిబ్బందితో వచ్చి విద్యుత్ వైర్లను సరి చేయించారు. సమస్య ఉందని సమాచారం అందించడమే ఆలస్యం యుద్ధపాతి ప్రతిఘటన చొప్పదండిలో చర్యలు తీసుకుంటున్న ఎ ఇ చంద్రయ్యను రుక్మాపూర్ గ్రామ ప్రజలతో పాటు, మండల ప్రజలు అభినందించారు. చొప్పదండి పరిధిలో విద్యుత్ సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిశీలించి పరిష్కరించేందుకు త్వరగా కృషి చేస్తామని ఏ ఇ చంద్రయ్య వినియోగదారులకు తెలిపారు.

ఓపెన్ జిమ్ ఏర్పాటుకై

కేంద్ర మంత్రి బండి సంజయ్ కి వినతి

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు ఆర్నకొండ అశోక్ ఆదిత్య యూత్ క్లబ్ అధ్యక్షులు జన్నారం శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఆర్నకొండ గ్రామంలో 6వేల వరకు జనాభా ఉంది అని, యువత మూడు వేల వరకు ఎక్కువగా ఉన్నందున, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, వ్యాయామం చేసేందుకు గాను యువత కోరిక మేరకు గ్రామంలో ఓపెన్ జిమ్ మంజూరు చేయాల్సిందిగా బండి సంజయ్ ను శ్రీనివాస్ కోరారు. ఇప్పటికే గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు. ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు.

పంపులు ఆన్ చేయండి.. పంటలను కాపాడండి

మర్లపేట పంప్ హౌస్ వద్ద వంటవార్పు నిర్వహించి వినూత్న నిరసన
నిరసనలో పాల్గొన్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



బోయిన్ పల్లి ప్రభాత వార్త మర్ల పేటలో ఉన్న పంపులు ఆన్ చేసి పంటలను కాపాడాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. బోయిన్పల్లి మండల కేంద్రం మర్లపేట పంప్ హౌస్ ల వద్ద బిఆర్ఎస్ శ్రేణులు రైతులు కలిసి, పంపులు ఆన్ చేయాలని వంట వరకు నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోయినపల్లి మండలంలో ఉన్న మిడ్ మానేరు జలాశయం (మధ్య మానేరు డ్యామ్) కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో ఒక ముఖ్యమైన జంక్షన్‌గా ఉందని, ఈ మండల పరిధిలోనే వివిధ నీటి పంపింగ్ వ్యవస్థలు మరియు కాలువలు అనుసంధానించబడి ఉన్నాయని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గారి పాలనలో మర్లపేట గ్రామంలోని వరద కాలువ (Flood Flow Canal) వెంట ఉన్న విలాసాగర్ చెరువును గతంలో రూ.2 కోట్ల వ్యయంతో ప్రత్యేక పైప్‌లైన్ మరియు మోటార్ వ్యవస్థ (పంపింగ్) నిర్మించామని, దీని ద్వారా బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ నర్సింగాపూర్, దేశాయిపేట, మర్లపేట, జగ్గారావుపల్లి, గంగాధర మండలంలోని గర్శకుర్తి, ఆచంపల్లి ఈ ప్రాంత రైతులకు సాగునీటి కొరత లేకుండా ఉంటుందని అన్నారు. తక్షణమే పంపులు ఆన్ చేసి ఈ ప్రాంత రైతులకు సాగునీరు తాగునీరు కొరతా లేకుండా చూడాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి, ఉద్యమిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్చరించారు. అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మండలానికి చెందిన రైతులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

రుద్రంగి ప్రభాత వార్త : రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా పాఠశాలలో ప్రతిష్ఠించిన మట్టి గణనాథునికి పాఠశాల యాజమాన్యం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బందికి పాఠశాలలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాల డైరెక్టర్లు, కరస్పాండెంట్ మాట్లాడుతూ.. విద్యార్థులందరికీ ఎలాంటి విఘ్నాలు కలగకుండా మంచి విద్యాబుద్ధులు, జ్ఞానం ప్రసాదించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు.పాఠశాల ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ సాంప్రదాయ, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రోత్సహించిన పాఠశాల యాజమాన్యానికి, కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతులను ప్రోత్సహించి పూజించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగానర్స య్య, పడాల సురేష్,ఎలిగేటి నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

రుద్రంగి ప్రభాత వార్త :రుద్రంగి మండలకేంద్రంలోని కస్తూర్బాగాంది పాఠశాలకు వెళ్లే ప్రదాన దారి కొద్దిపాటి వర్షం పడితేనే బురదమయంగా మారి విద్యార్థుల తోపాటు రైతులకు, గౌడ కులస్తులకు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నాయకులు చెప్యాల గణేష్, ఉప్పలుటి గణేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అట్టి దారిని రైతులతో కలిసి వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పాఠశాల నుండి ప్రదాన రహదారి వరకు సిసి రోడ్డు పూర్తి అయిందని మధ్యలో ఉన్న కల్వర్టు వద్ద పైప్ లైన్ వేయకపోవడంతో చిన్నపాటి వర్షానికే బురదమయమై ఇబ్బందిగా మారుతుందని అన్నారు. వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కల్వర్టు వద్ద పైప్ లైన్ నిర్మించాలని డిమాండ్ చేశారు. కల్వర్టు వద్ద పైప్ లైన్ వేయడం వల్ల ఆ ప్రాంత రైతులకు, విద్యార్థులకు, గౌడ కులస్తులకు మేలు జరుగుతుందని అన్నారు. కల్వర్టు నిర్మాణంలో జాప్యం చేయడం సరికాదని తెలిపారు.





నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

చందుర్తి సీఐ రవీందర్

చందుర్తి : ప్రభాతవార్త : చందుర్తి మండలంలో గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని.నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ తెలిపారు. చందుర్తి మండల కేంద్రంలో గణేష్ నిమజ్జనానికి సంబంధించి ఏర్పాట్లను బుధవారం స్థానిక ఎస్సై రమేష్ తోకలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు శాఖ తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసి నిమజ్జనానికి ఇబ్బందులు కలగకుండా చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సర్పంచ్ పులి సత్యం. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గ్రామపంచాయతీ సిబ్బంది. విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు,



ఎన్గల్ అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మాసం

చందుర్తి : ప్రభాతవార్త చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు సీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే చిన్నారులకు అన్నప్రాసన. అక్షరాభ్యాస కార్యక్రమానికి కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అసనిపర్తి శోభారాణి సుధాకర్ మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు గడ్డం జ్యోతి. మాదాసు రమ. పిల్లల తల్లులు పాల్గొన్నారు,

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



బోయిన్ పల్లి ప్రభాత వార్త : బోయిన్ పల్లి మండలం లోని దుండ్ర పల్లి గ్రామ సర్పంచ్ జంగం అంజయ్య మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జంగం అంజయ్య మాట్లాడుతూ ప్రజలు వ్యాధులు ప్రబల కుండా ఉండాలంటే అప్రమత్తత అవసరం అని తెలిపారు.ఇళ్ల వద్ద ఖాళీ డబ్బాల్లో వర్షం నీళ్లు నిలవకుండా చేయాలని,దోమల వ్యాప్తిని అరికట్టాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త



బీసీల సమస్యల ను ప్రభుత్వం పరిష్కరించాలి

గడప కోటేష్ కుమార్ బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి

బోయిన్ పల్లి ప్రభాతవార్త : బీసీల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిం చాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు బీసీ రుణాలు మంజూరు చేసి వ్యాపార రంగాలలో ప్రోత్సా హం అందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని పేర్కొ న్నారు. ఆయన వెంట పలువురు బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలి

వేములవాడ ప్రభాతవార్త: సెప్టెంబర్ 17ను హైదరాబాద్ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని చెన్నమనేని వికాస్ అన్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన ఈ చారిత్రక ఘట్టాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు.నిజాం పాలన, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజలు చేసిన పోరాటాన్ని, హైదరాబాద్ విలీనంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ పాత్రను ప్రజలకు వివరించాలన్నారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాలు, పట్టణాల్లో సెప్టెంబర్ 17 కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కిష్టంపేటలో ఉచిత వైద్య శిబిరం



చందుర్తి :ప్రభాతవార్త చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో చందుర్తి ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి ఆదేశానుసారం మండల వైద్యాధికారి వేణుమాధవ్ నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందుల ను పంపిణీ చేశారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు. జ్వరాలు ప్రబలు తుం డగా ముందస్తుగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హె చ్ పి రేణుక . సి హెచ్ ఓ శశికళ. ఏఎన్ఎం వజ్ర ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంజనీర్ లకు ఘన సన్మానం



బోయిన్ పల్లి ప్రభాత వార్త లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో ప్రముఖ ఇంజనీర్ మంచాల వైకుంఠం కు ఇంజనీర్స్ డే సందర్భంగా ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు అనివేని శ్రీనివాస్, ప్రధాన కార్య దర్శి ఊసుకే మహేష్, కోశాధికారి పెద్దిరాజు సత్యనారాయణ రాజు, జిఎస్టి ఉమ్మడి జిల్లా జిల్లా కోఆర్డినేటర్ గడప కోటేష్ కుమార్ పాల్గొన్నారు.

పలువురు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శ

బోయిన్ పల్లి ప్రభాత వార్త బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన విజయసింహ, కొత్త శంకరయ్య లు ఇటీవలే అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట స్థానిక టిఆర్ఎస్ నేతలు ఉన్నారు.



ఎంపీడీవో కార్యాలయం పైకి ఎక్కి ఆత్మహత్యకు యత్నించిన ఇద్దరు వికలాంగులు

పెన్షన్ల తొలగింపుపై ఆవేదన, పురుగుల మందు తాగేందుకు యత్నం

ముత్తారం, ప్రభాతవార్త: ఆత్మహత్య చేసుకోవడానికి ఎంపీడీవో కార్యాలయం పైకి ఎక్కి ఇద్దరు వికలాంగులు పురుగుల మందు తాగేందుకు యత్నించిన ఘటన ముత్తారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద బుధవారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని రామకృష్ణపూర్ (ఇప్పలపల్లి) గ్రామానికి చెందిన ఇద్దరు వికలాంగులు సూరం రాజబాపు, పెద్దపల్లి సత్తయ్యలకు పెన్షన్లు తొలగించడంతో వారు తీవ్ర మనస్తాపానికి లోనయ్యారు. బుధవారం ఈ విషయమై తీవ్ర ఆవేదనకు గురైన బాధితులు ముత్తారం ఎంపీడీఓ కార్యాలయంపైకి ఎక్కి పురుగుల మందు తాగేందుకు యత్నించారు. తమకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా పెన్షన్‌ను నిలిపివేయడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న అధికారులు, సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకుని వారిని కిందకు దించేందుకు విశ్వప్రయత్నాలు చేశారు. ఈ ఆందోళన కారణంగా ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నిలిచిపోయిన వికలాంగుల పెన్షన్‌ను తిరిగి



పునరుద్ధరించాలని, తమను ఆదుకుని న్యాయం చేయాలని బాధితులు సూరం రాజబాపు, పెద్దపల్లి సత్తయ్య విజ్ఞప్తి చేశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. సూపరింటెండెంట్ ఎం.సురేష్ వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేయగా, అనంతరం బాధితులు ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయించి తమకు న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు. దీంతో సూపరింటెండెంట్ సురేష్ స్పందించి సమస్యపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

రైతు సదస్సును విజయవంతం చేయండి

మంథనిరూరల్ ప్రభాతవార్త: తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, సాగు సంక్షోభం, కౌలు రైతుల ఇబ్బందులపై చర్చించేందుకు తెలంగాణ రైతు సమస్య సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 18న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎం బి గార్డెన్లో రైతు సదస్సు నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షుడు ముడిమడుగుల మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ సదస్సులో భూమి, సహజ వనరుల అభివృద్ధి, రైతుల జీవన హక్కులు తదితర అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. సదస్సుకు ప్రొఫెసర్ కోదండరాం, జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ లక్ష్మణ్, ప్రొఫెసర్ కాంచం, రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకురాలు కనకాంబరి తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రజా, రైతు సంఘాల నాయకులు, మేధావులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, యువత పాల్గొననున్నారని చెప్పారు. రాష్ట్రంలోని రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని ముడిమడుగుల మల్లన్న కోరారు. సదస్సు నిర్వాహకులుగా కొండల్ కుమార్, టి.ఎస్. బయ్యన్న స్వామి వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.





మోడల్ స్కూల్ విద్యార్థులకు టిఫిన్స్ పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలంలోని దర్యాపూర్ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు టిఫిన్స్ పంపిణీ కార్యక్రమం బుధవారం ప్రారంభం అయ్యింది. ముఖ్య అతిథిగా సర్పంచ్ రాపల్లి రాజయ్య హాజరై విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనంతోపాటు అల్పాహారం కూడా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్యాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్, ఉప సర్పంచ్ కలవేన సమ్మక్క శేరాలు, గ్రామ పంచాయతీ సెక్రటరీ లక్ష్మణ్‌తోపాటు తదితరులున్నారు.

ఘనంగా పోషణ మాస వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త: మంథని మండలం దుబ్బపల్లి గ్రామ పంచాయతీ అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ రావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా పోషణ మాస వేడుకలు నిర్వహించారు. బాలింతలకు, చిన్నపిల్లల తల్లులకు సరైన సూచనలు చేశారు. పోషకాహార ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్త, ఏఎన్ఎం, బాలింత పిల్లలు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా రఘువీరారెడ్డి వర్ధంతి వేడుకలు

రామగిరి ప్రభాతవార్త టీబీజీకేఎస్ ఆర్ జి త్రీ మాజీ ఉపాధ్యక్షుడు ముద్దసాని రఘువీరారెడ్డి 9వ వర్ధంతి వేడుకలను సెంటినరీ కాలనీలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో ఆర్ జి త్రీ ఏపీ ఏరియా ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేల్లి సాంబయ్య తోపాటు సెంట్రల్ కమిటీ, డివిజన్ కమిటీ ,పిట్ కమిటీ నాయకులు రఘువీరారెడ్డి చిత్రపటానికి పూలమాలను, వేసి నివాళులు అర్పించారు. 9 సంవత్సరాల క్రితం యూనియన్ ఎన్నికల సందర్భంగా హైదరాబాదులో నామినేషన్ వేసి తిరిగి వస్తున్న సందర్భంలో దురదృష్టవశాత్తు బస్సు యాక్సిడెంట్ జరిగి రఘువీరారెడ్డి దుర్మరణం చెందడం జరిగిందని ఉపాధ్యక్షులు సాంబయ్య వివరించారు. ఆయన మరణం తన కుటుంబానికే కాకుండా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి కూడా తీరని లోటుగా మారిందని వివరించారు. ఆ సమయంలో యూనియన్ నాయకులు మరియు టిఆర్ఎస్ పార్టీ సైతం ఆ కుటుంబానికి అండగా నిలిచిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు కేశవరావు, దేవ శ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రెడ్డి, బోయినపల్లి శ్రీకాంత్ రావు, బ్రాంచి సెక్రటరీ గండి శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీలు గేటుకు శ్రీనివాస్ , వేముల రవిశంకర్ , వర్క్ షాప్ ఫిట్ సెక్రెటరీ చిప్ప సురేష్, అడ్రియాల గని పిట్ సెక్రెటరీ వి వి గౌడ్, డివిజన్ కమిటీ నాయకులు పొన్నం సదయ్య , మాదాసి చంద్రయ్య, కుమ్మరికుంట వెంకటేశం , శాఖమూరివెంకటేశ్వర్లు, దద్దెడచంద్రశేఖర్, గాండ్ల సతీష్, దూల కంటి రాఘవరెడ్డి, శశి కుమార్ టీబీజీకేఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

జలసిరి పనులను ఈ నెల 30లోగా పూర్తి చేయాలి

మంథని రూరల్ ప్రభాతవార్త: జలసిరి, వికసిత్ భారత్ గ్రామీణ కార్యక్రమాల పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి వేముల మల్లేశం ఆదేశించారు. బుధవారం మంథని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మంథని క్లస్టర్ పరిధిలోని మంథని, కమాన్‌పూర్, రామగిరి, ముత్తారం మండలాలకు చెందిన సిబ్బందితో పనుల ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంటికో ఇంకుడు గుంత, రైతుకు పంట కుంట, ఊరుకు ఊట కుంట, గ్రామంలోని సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు. అలాగే గ్రామపంచాయతీల పరిధిలోని ప్రభుత్వ భవనాలపై రూఫ్‌టాప్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీలో కనీసం 60 మంది కూలీలకు తగ్గకుండా వి.బి.జి. రాంజీ పనులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీలోగా జలసిరి పనులను సిబ్బంది సమిష్టిగా కృషి చేసి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాలను సాధించాలని సూచించారు. సమావేశంలో జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీ వేముల మల్లేశం, డీఆర్డీ అనిల్ కుమార్, మంథని, కమాన్‌పూర్, రామగిరి, ముత్తారం మండలాలకు చెందిన అదనపు కార్యక్రమ అధికారులు, ఇంజినీరింగ్ కన్సల్టెంట్లు, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు, సీనియర్ మేట్లు తదితరులు పాల్గొన్నారు



మంథని వార్త



మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టు నేత బండారపు మల్లయ్య అలియాస్ చంద్రన్న తల్లి బండారపు లక్ష్మి ఇటీవల మరణించింది. మృతురాలి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బుధవారం పరామర్శించారు. ముందుగా బండారపు లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ, లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమోళి ఉన్నారు.

ప్లాస్టిక్ రహిత మంథనికి సహకరించాలి



మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త: ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్లాస్టిక్ రహిత మంథని గా తీర్చిదిద్దడానికి పట్టణ ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించారని మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు.వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా బుధవారం మంథని మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు కూచిరాజ్‌పల్లి లోని బీసీ కాలని, ఎస్ సీ కాలని,డబుల్ బెడ్‌రూమ్ ప్రాంతాలలో, శ్రీరామ్ నగర్ పలు వీధులలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహోందర్ రెడ్డి తో కలిసి పర్యటించారు. వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు ప్లాస్టిక్ నివారణ చర్యల్లో భాగస్వాములై, ప్లాస్టిక్ రహిత మంథనిని నిర్మించేందుకు సహక రించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ స్థానిక ప్రజలు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమగ్ర ఆ సర్వే ప్రారంభం

మంథని రూరల్ ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ సమగ్ర ఆ సర్వే కార్యక్రమాన్ని మంథని మండలం పందులపల్లిగ్రామంలో బుధవారం ప్రారంభించారు. మండల సర్వేర్ రాజశేఖర్ చారి పందుల పల్లి, నాగారం శివారు హద్దులు చూపించారు. అనంతరం కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలోని పందులపల్లి శివారు చివరి మొత్తానికి హద్దులు నిర్వహించడం జరిగింది. రైతులు భూ సమగ్ర సర్వేకు సహకరించాలని రైతులను అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ నాగారం గ్రామ సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణ రెడ్డి కన్నాల గ్రామ ఉప సర్పంచ్ దివ్య సంజీవరెడ్డి, కన్నాల గ్రామ జిపిఓ సతీష్ అధికారులు పాల్గొన్నారు.



బుగ్గారం మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన

పలు నిర్మాణ భవనాలు, జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

బుగ్గారం ప్రభావార్త

బుగ్గారం మండలంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం పర్యటించి పలు అభివృద్ధి పనులు, నిర్మాణంలో ఉన్న భవనాలు, జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా పనుల పురోగతిని పరిశీలించి, నిర్మాణ నాణ్యతలను సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చిన్నాపూర్ గ్రామంలోని వీవో భవనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించిగా ఈ భవన నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.10 లక్షల నిధులు మంజూరు చేసినట్లు అధికారులు వివరించారు. అనంతరం చిన్నాపూర్ గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షల నిధులు కేటాయించినట్లు అధికారులు తెలిపారు.అనంతరం బుగ్గారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణానికి 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా రూ.1.43 కోట్ల నిధులు కేటాయించినట్లు అధికారులు వివరించారు. నిర్మాణ పనుల నాణ్యతతో వేగవంతం గా పూర్తి చేసి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.అలాగే నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, మంజూరైన నిధులను నిబంధనల మేరకు సక్రమంగా వినియోగిస్తూ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.జిల్లా పరిషత్ పాఠశాల ఆకస్మిక తనిఖీబుగ్గారం మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని



పదవ తరగతి గదిలో విద్యార్థులతో పాటు 20 నిమిషాలు ఉపాధ్యాయుడు బోదిస్తున్న సైన్స్ పాఠ్యంశాన్ని నిశితంగా పరిశీలించారు. తరగతి గదిలో ప్రతి విద్యార్థి శ్రద్ధతో విద్య నేర్చుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలాని అన్నారు.పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న బోధనా సౌకర్యాలు, తరగతి గదులు, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల విద్యా ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు.పాఠశాలలోని గ్రంథాలయ భవన నిర్మాణానికి ఎంపీ నిధుల ద్వారా రూ.25 లక్షలు మంజూరు చేసినట్లు అధికారులు వివరించారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, విద్యా సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధనతో పాటు మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షి ంచాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, డిఈవో కె. రాము, ఈఈపిఆర్ ఎన్. లక్ష్మణరావు, డి ఈ సబ్ డివిజన్ ధర్మపురి కె. గోపాల్, , బుగ్గారం ఎంపీడీఓ ఎం సుమంత్, బుగ్గారం తహసిల్దార్ వినోద్, ఎంపీఓ, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితర అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రైవేట్ స్కూల్ టీచర్ దాష్టీకం

హోంవర్క్ చేయలేదని విద్యార్థిపై చేయి చేసుకున్న టీచర్ దెబ్బలకు విద్యార్థి చేతి వేలు విరిగింది

మంథని రూరల్ ప్రభాతవార్త:

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, వారి భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన ఉపాధ్యాయులే విచక్షణ కోల్పోయి విద్యార్థులపై దాడులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు మంథని ప్రాంతంలో కలకలం రేపుతున్నాయి. పాఠశాలలో హోంవర్క్ చేయలేదనే కారణంతో విద్యార్థిపై ఉపాధ్యాయుడు చేయి చేసుకున్నట్లు, ఈ ఘటనలో విద్యార్థి చేతి వేలు విరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. హోంవర్క్ చేయలేదని దాడి? మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలోని మేరీ మెట్రిక్స్ హైస్కూల్ ప్రైవేట్ పాఠశాలలో బుధవారం ఈ ఘటన జరిగినట్లు సమాచారం. పాఠశాలలో ఇచ్చిన హోంవర్క్ పూర్తి చేయలేదనే కారణంతో ఓ విద్యార్థిపై టీచర్ చేయి చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో విద్యార్థి చేతికి గాయమై, వేలు విరిగినట్లు సమాచారం. విద్యార్థికి గాయమైన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురైనట్లు తెలుస్తోంది. తమ పిల్లలను చదువు కోసం పాఠశాలకు పంపిస్తే, అక్కడ వారికి భద్రత లేకపోవడంపై తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రశ్నిస్తే.. వింత సమాధానం? విద్యార్థిపై దాడి జరిగిన విషయాన్ని తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. అయితే ఘటనపై ప్రశ్నించిన సమయంలో సరైన వివరణ ఇవ్వకుండా వ్యవహరించారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నట్లు తెలుస్తోంది. విద్యార్థికి వైద్యం చేయిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ముందు వైద్యం చేపించండి తర్వాత బిల్స్ తీసుకు వస్తే డబ్బులు ఇస్తామని యాజమాన్యం అంటుంది అయితే అసలు విద్యార్థిపై దాడి ఎందుకు జరిగింది? బాధ్యులైన ఉపాధ్యాయుడిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పాఠశాల యాజమాన్యం ఎలాంటి చర్యలు చేపట్టింది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. విద్యార్థులపై చేయి చేసుకోవడం ఎంతవరకు సమంజసం? విద్యార్థి హోంవర్క్ చేయకపోతే తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడం, విద్యార్థికి కౌన్సెలింగ్ ఇవ్వడం వంటి చర్యలు తీసుకోవాల్సి ఉండగా, శారీరకంగా దాడి చేయడం సరికాదని తల్లిదండ్రులు అంటున్నారు. చిన్నారులపై చేయి చేసుకోవడం వల్ల వారిలో



భయం, ఆందోళన ఏర్పడే అవకాశం ఉందని, పాఠశాలల్లో విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యాలపై ఉందని వారు పేర్కొంటున్నారు. విద్యార్థి సంఘాల ఆగ్రహం విద్యార్థిపై దాడి జరిగినట్లు వస్తున్న ఆరోపణలపై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాయి. విద్యార్థులపై శారీరక దాడులకు పాల్పడే సిబ్బందిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల భద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నాయి. ప్రైవేట్ పాఠశాలలపై పర్యవేక్షణ ఏదీ? మంథని ప్రాంతంలో నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాశాఖ అధికారులు తరచుగా తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం వ్యక్తమవుతున్నాయి. విద్యార్థుల భద్రత, ఉపాధ్యాయుల వ్యవహారశైలి, పాఠశాలల్లో పాటిస్తున్న నిబంధనలు తదితర అంశాలపై అధికారులు పరిశీలన చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థుల భద్రత విషయంలో పాఠశాల యాజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు చేపట్టాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అధికారుల స్పందనపై ఉత్కం ఠవిద్యార్థి చేతి వేలు విరిగినట్లు వస్తున్న ఆరోపణలపై విద్యాశాఖ అధికారులు స్పందించి సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఆరోపణల్లో వాస్తవం తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్తుల కాకుండా పాఠశాల యాజమాన్యాలకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల భద్రతకు భరోసా కల్పించేలా అధికారులు తక్షణమే స్పందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

వైభవంగా దీపాలంకరణ, కుంకుమార్చ

విశ్వకర్మ బ్రహ్మోత్సవాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండల కేంద్రంలోని గాయత్రీ మాత విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని బ్రహ్మోత్స వాలు వైభవంగా కొనసాగుతున్నాయి. పంచాహ్నిక కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.బ్రహ్మశ్రీ ఎదులాపురం భాస్కరాచార్యులు, రేవెల్లి తిరుపతాచార్యులు, కట్ట సత్యనారాయణాచార్యులు, కొత్తపల్లి తిరుపతిచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్చారణలతో కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గాయత్రీ మాతకు మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సాయంత్రం స్వామివారికి 108 రకాల భోగాలతో తయారు చేసిన నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో



నిర్వహించిన దీపాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీపాల వెలుగులతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారగా, మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పొలకల రాజగణేష్, మండల అధ్యక్షుడు బలభక్తుల కిషన్‌తో పాటు స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు, యువజన సంఘ సభ్యులు, విశ్వబ్రాహ్మణ మహిళా సంఘ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ధర్మపురి వార్త



విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తుల పంపిణీ

పెగడపల్లి, ప్రభాతవార్త

:నందర్ల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు గ్రామ సర్పంచ్ కుంటాల వనజ శ్రీనివాస్ ఉచిత ఏకరూప దుస్తులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని చక్కగా చదువుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్యామ్ సుందర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్దులపల్లి తండాలో పోషణ మాసం ర్యాలీ

పెగడపల్లి, ప్రభాతవార్త



:మద్దులపల్లి గ్రామంలోని తండా అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమంతో పాటు పోషణ మాసం వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, గర్భిణులు, బాలింతలు, తల్లులు పోషకాహారం తీసుకోవడం, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించడంపై అవగాహన కల్పించారు.పోషణ మాసం వారోత్సవాల్లో భాగంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెల్మ బలరాం రెడ్డి, ఉపసర్పంచ్ పెంటల తిరుపతి, పంచాయతీ కార్యదర్శి నదీమ్ హుస్సేన్, ఏఎన్ఎం కేతలక్షి ్మ, ఆశా కార్యకర్తలు వేణ, రజిత, చంద్రకళ, అంగన్‌వాడీ టీచర్లు రజిత, శైలజ, శోభ, ఆయా కవిత, గర్భిణులు, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

శాంతి, ప్రశాంతతకు హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యానం



ధర్మపురి, ప్రభాతవార్త:

ధ్యానం ద్వారా మనసుకు ప్రశాంతత, జీవితంలో శాంతిని పొందవచ్చని జగిత్యాల రోటరీ క్లబ్ చార్టర్డ్ అధ్యక్షులు మంచాల కృష్ణ అన్నారు. ప్రపంచ శాంతి దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 20న హైదరాబాద్‌లోని హార్ట్‌ఫుల్‌నెస్ కన్హా శాంతివనంలో రోటరీ డిస్ట్రిక్ట్ 3150 ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రత్యేక సమ్మేళనంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన ఆహ్వానించారు.ఈ కార్యక్రమంపై ధర్మపురి పట్టణంలోని నిత్య యోగ సాధన సభ్యులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ , ఆధ్యాత్మిక కార్యక్రమాలు మనసుకు ఎంతో ఆహ్లాదాన్ని, ప్రశాంతతను కలిగిస్తాయని తెలిపారు. ధ్యానం ప్రాముఖ్యతను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు త్వరలో ధర్మపురి పట్టణంలో ఆధ్వర్యంలో మూడు రోజుల ఉచిత ధ్యాన పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో యోగా బృందం సభ్యులు పెద్ది శివకుమార్, ముత్యపు రమేష్, సంగి మంజుల, గొల్లపల్లి సుమలత, ప్రభుత్వ ఉపాధ్యాయులు కాసర్ల వెంకటరమణ, కాశెట్టి శ్రీనివాస్, కనపర్తి సంతోష్‌పాల్గొన్నారు.

పిల్లలకు ప్రభుత్వం ఇవ్వగలిగే గొప్ప ఆస్తి విద్యే...

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం
మంత్రి పొన్నం ప్రభాకర్...
రూ.8 కోట్లతో కమ్యూనిటీ కిచెన్ ప్రారంభం....



కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: పిల్లలకు ప్రభుత్వం ఇవ్వగలిగే గొప్ప ఆస్తి విద్య మాత్రమేనని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు ఉదయం ఆకలితో తరగతి గదులకు రాకుండా.. వారికి నాణ్యమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించి ఆకలిని తరిమి అక్షరానికి అండగా నిలవడమే స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు.బుధవారం కరీంనగర్ మార్కెట్‌యార్డులో తెలంగాణ ప్రభుత్వం, హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా ఇంప్లిమెంటేషన్ పార్ట్‌నర్‌గా కలిసి సుమారు రూ.8 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన భారీ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్,కలెక్టర్ చితా మిశ్రాలతో కలిసి ప్రారంభించారు. అనంతరం కిచెన్‌లో ఏర్పాటు చేసిన అధునాతన సాంకేతిక పరికరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గతంలో విద్యార్థుల ఎదుగుదలకు భూములు, నిధులు వంటి ఆస్తులు ఉండేవని, ఇప్పుడు పిల్లలకు ప్రభుత్వం ఇవ్వగలిగే గొప్ప ఆస్తి విద్య మాత్రమేనని అన్నారు. ఇటీవల జరిగిన సిప్ సర్వేలో ఉన్నత స్థాయిలో ఉన్న కుటుంబాలను పరిశీలించినప్పుడు ఉన్నత చదువులు చదివిన కుటుంబాలే మెరుగైన స్థాయిలో ఉన్నట్లు గుర్తించిన విషయాన్ని ప్రస్తావించారు. అందుకే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. 2024 డిసెంబర్‌లో కోడంగల్‌లో స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించామని మంత్రి తెలిపారు. అక్కడ విద్యార్థుల హాజరు 75 శాతం నుంచి 90 శాతానికి పెరిగినట్లు గుర్తించామని చెప్పారు. విద్యార్థుల్లో ఏకాగ్రత, తరగతి గది భాగస్వామ్యం, సమయపాలన మెరుగుపడినట్లు, ఆలస్యంగా పాఠశాలకు వచ్చే విద్యార్థుల సంఖ్య తగ్గినట్లు తెలిపారు. కోడంగల్‌లో అత్యుత్తమ ఫలితాలతో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాన్ని విస్తరిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17,72,291 మంది విద్యార్థులకు ప్రయోజనం కల్పించేలా స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని విస్తరించే ప్రతిపాదనలు ఉన్నాయని మంత్రి తెలిపారు. 23,106 ప్రభుత్వ పాఠశాలలను కార్యక్రమం పరిధిలోకి తీసుకురానున్నామని చెప్పారు. 31 జిల్లాల్లో 31 కేంద్రీకృత మెగా/కమ్యూనిటీ కిచెన్లు ఏర్పాటు చేసే ప్రణాళిక ఉందని, వీటి కోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.245 కోట్ల వ్యయం అంచనా వేసినట్లు తెలిపారు. అల్పాహారం పంపిణీకి సుమారు 1,400 వాహనాలు, 5,000 మంది సిబ్బంది అవసరమవుతారని చెప్పారు. కేంద్రీకృత వంటశాలల ద్వారా సుమారు 15,000 ప్రత్యక్ష, 10,000 పరోక్ష ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉందన్నారు.స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమంలో ఇంప్లిమెంటేషన్ పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తున్న హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా ప్రపంచవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే, మున్సి పల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ శ్రీనివాస్ రెడ్డి, డిఇఓ చైతన్య జైనీ, ఆర్డీవో షర్మిల,హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కౌంటియా దాస స్వామీజీ, కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచే సిబ్బందిని ప్రోత్సహించడం మరింత బాధ్యత పెంచుతుంది

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైమ్), ప్రభాతవార్త: విధుల్లో ప్రతిభ కనబరిచే సిబ్బందిని ప్రోత్సహించడం ద్వారా ఇతర సిబ్బందిలో కూడా మరింత ఉత్సాహం, బాధ్యతాభావం పెరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో తమకు అప్పగించిన విధులను అంకితభావం, నిబద్ధతతో నిర్వహిస్తూ ప్రతిభ కనబరిచిన సీసీఆర్‌బీ, సీసీఎస్, టాస్క్‌ఫోర్స్, ఐటీ కోర్, సైబర్ క్రైమ్ విభాగాల అధికారులు, సిబ్బందికి ఆయన నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. నేరాల నియంత్రణ, నేరస్తుల గుర్తింపు, సైబర్ నేరాల అరికట్టడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడం వంటి అంశాల్లో విశేష కృషి చేసిన అధికారులను ఈ సందర్భంగా అభినందించారు. పోలీసు శాఖలోని వివిధ విభాగాలు సమన్వయంతో పనిచేయడం ద్వారా నేరాలను మరింత సమర్థవంతంగా నియంత్రించడంతో పాటు, నేరాల దర్యాప్తులో వేగం, నాణ్యత పెరుగుతాయని తెలిపారు. సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ అనిల్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్ కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయా విభాగాలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ తమ విధుల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయని వెల్లడించారు. సైబర్ నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం, బాధితులకు సత్వర సహాయం అందించడం, నేరాలకు సంబంధించిన సమాచారాన్ని విశ్లేషించడం, నేరస్తులను గుర్తించడం వంటి అంశాల్లో అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషిని ప్రశంసించారు. అదేవిధంగా నేర నియంత్రణ, అక్రమ కార్యకలాపాలపై నిఘా, నేరస్తుల కదలికలను గుర్తించడం, కేసుల దర్యాప్తునకు అవసరమైన సమాచారాన్ని సేకరించడం వంటి అంశాల్లో టాస్క్‌ఫోర్స్, సీసీఎస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో చేస్తున్న కృషిని అభినందించారు. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధత, క్రమశిక్షణ, సమయస్ఫూర్తితో నిర్వహించాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇదే అంకితభావంతో విధులు నిర్వహిస్తూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు మరింత కృషి చేయాలని కోరారు.

సెప్టెంబర్ 30లోగా డిజిటల్ పంటల సర్వేను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో డిజిటల్ పంటల సర్వేను వేగవంతం చేసి సెప్టెంబర్ 30లోగా విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో డిజిటల్ పంటల సర్వేపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు సాగు చేస్తున్న ప్రతి ఎకరా పంట వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి విధిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. సన్న రకం ధాన్యం సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన బోనస్ అందాలంటే ఈ సర్వే వివరాలు అత్యంత కీలకమని తెలిపారు. సర్వే పూర్తి కాకపోవడం వల్ల ఏ ఒక్క రైతు కూడా బోనస్ కోల్పోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు, ఏఈఓలు రైట్లతో సమన్వయంతో వ్యవహరిస్తూ సమాచారాన్ని సేకరించాలని సూచించారు. మండలాల వారీగా సర్వే తీరును నిరంతరం పర్యవేక్షించి, ఎలాంటి జాప్యానికి తావులేకుండా గడువులోగా ప్రక్రియను ముగించాలని తేల్చిచెప్పారు. గ్రామాల్లోని వాలంటీర్ల సేవలను వినియోగించుకుంటూ రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



హుజురాబాద్ టిఆర్ఎస్ ఇంచార్జీగా సంతోష్ యాదవ్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ తెలంగాణ రక్షణ సేనా (టిఆర్ఎస్) నియోజకవర్గ ఇంచార్జీగా దమ్మక్కపేట గ్రామానికి చెందిన కోకట్ల సంతోష్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యున్ని మర్యాదపూర్వకంగా కలిసిన రామగుండం పోలీస్ కమిషనర్



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలిశారు. బుధ వారం ఎన్టీపీసీ జ్యోతిభవన్‌కు వచ్చిన సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యున్ని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

సూపర్ ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేలా కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచుకోవాలి

జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: సూపర్ ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేలా రైతులు తక్కువ నీటితో కూరగాయల సాగు చేపట్టి విస్తీర్ణాన్ని పెంచుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ సూచించారు. బుధవారం పెద్దపల్లి మండలంలోని పలు కూరగాయల సాగు క్షేత్రాలను ఆయన పరిశీలించి, సాగులో ఆధునిక పద్ధతులు, అధిక దిగుబడులు, ఉద్యాన శాఖ ద్వారా అందుతున్న వివిధ రాయితీ పథకాల గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతు పూడారి చంద్రశేఖర్ సాగు చేస్తున్న గ్రాఫ్టెడ్ టమాటా, వంకాయ పంటలను పరిశీలించి, ఈ పంటలు మంచి దిగుబడినిస్తూ పెద్దపల్లి మార్కెట్‌లో అద్భుతమైన ధరలు పలుకుతుండటంతో రైతుకు లాభాలు వస్తున్నాయని ప్రశంసించారు. వెదురు కర్రల ఆధారంగా సాగవుతున్న కాకరకాయ పంటను పరిశీలించి, ఆధార కర్రల ఏర్పాటుకు హెక్టారుకు 10000 రూపాయలు, శాశ్వత పందిళ్లకు హెక్టారుకు 100000 లక్ష రూపాయల వరకు రాయితీ ఇస్తున్నట్లు వెల్లడించారు. మల్చింగ్ షీట్‌కు హెక్టారుకు 20000 రూపాయల రాయితీతో పాటు టమాటా, మిరప, వంకాయ, క్యాబేజీ, కాలీఫ్లవర్, క్యాప్సికమ్ నాణ్యమైన మొక్కలను ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ యంత్రాలైన మినీ ట్రాక్టర్లు, పవర్ స్ప్రేయర్లను 50 శాతం రాయితీపై అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న ఎల్‌నినో పరిస్థితుల్లో నీటి వనరులను పొదుపుగా వాడుకుంటూ కూరగాయలు పండించడం ద్వారా మంచి ఆదాయం సాధించవచ్చని స్పష్టం చేశారు. ఈ క్షేత్ర సందర్శన కార్యక్రమంలో రైతులు పూడారి చంద్రశేఖర్, రమేష్, శ్రీనివాస్, ఉద్యాన విస్తరణ అధికారులు బి. రాము, బి. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

